సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 28 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

## ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల కేటాయింపులో కురబలకు ప్రాధాన్యతనివ్వండి

### - ముఖ్యమంత్రి జగన్‌కి జబ్బల శ్రీనివాసులు విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : త్వరలో జరుగబోవు శాసనసభ,లోక్ సభ ఎన్నికలలో ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల కేటాయింపుల్లో కురబలకు ప్రాధాన్యత నివ్వాలని ఏపీ కురువ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సోమవారం కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి బీసీలకి అత్యధిక స్థానాలు (ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించాలని) అదేవిధంగా కురుబ,కురువ కులానికి మూడు ఎమ్మెల్యే,రెండు ఎంపీ సీట్లు కేటాయించి,రెండు ఎమ్మెల్సీలు,వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా అవకాశం కల్పించాలని కోరామన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఇందుకు సానుకూలంగా స్పందించి తప్పకుండ అవకాశాలు కల్పిస్తామని హామీఇచ్చారు.

## కోళ్ల అమ్మకాలు నిలిపేద్దాం...

### -మనల్ని మనం కాపాడుకుందాం

### -బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నెల్లూరు జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రమాద గంటికలు మోగిస్తున్న వేళ నెల్లూరు సరిహద్దు మండలమైన చిట్వేలి మండలానికి ప్రమాదం పొంచి ఉండడంతో జిల్లా యంత్రాంగం మొత్తం చిట్వేలలో తిష్టవేసి చిట్వేలిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ డాక్టర్ కే గుణశేఖర తెలియజేశారు. బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రమాదకరమైనదిని దానిపట్ల జాగ్రత్తలు పాటించి కొద్ది రోజులపాటు కోళ్లు మాంసాన్ని దూరంగా ఉంచడమే ఆవ్యాధికి మనమిచ్చే కరెక్ట్ డోస్ అని వారు తెలియజేయడం జరిగింది. జిల్లా

మిగతా 2లో

## ఇదేందయ్యా ఇదీ!

**ఎక్కడ చూసినా అవే బ్యానర్లు,,,**

**అరెత్తాయ్ అంటూ ఎటకారం ప్రత్యక్షం,,,**

**ఎవరు పెట్టారు,, ఎందుకు పెట్టారో,,**

**ఆసక్తితో పాటు అపాయము పొంచి ఉంది,,,**

**ఉమ్మడి జిల్లాల హైవేలలో దర్శనమిస్తున్న రెడ్ చిల్లి బ్యానర్లు,,**

**విషయం ఏంటో తెలియక ప్రజలు తికమక,,,**

**బ్యానర్లు చూసే ధ్యాసలో ప్రమాదాలు,,,**

*సాధారణంగా రాయలసీమలో వెటకారంగా అరేత్తాయ్ అనే మాటను తరచుగా పిల్లలు పెద్దలు వినియోగిస్తుంటారు. మరి అలాంటి మాటలతో కూడిన బ్యానర్లు వెటకారంతో కూడిన రెడ్ చిల్లి కార్టూన్ జాతీయ రహదారిలో భారీగా దర్శనమిస్తుంటే మరి వాహనదారుల చూపు అటువైపు మరలకుండా ఉంటుందా,, అదే ధ్యాసతో ఆ బ్యానర్లను పరిశీలిస్తూ ఉంటే ప్రమాదాలు పొంచి ఉండవా, మరి ఇలాంటి బ్యానర్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దర్శనమిస్తున్న అధికారులు ఇవి ఎవరు ఏర్పాటు చేశారు ఎందుకు ఏర్పాటు చేశారని ఆరా తీశారా, అసలు ఈ బ్యానర్ల వెనుక ఉన్న కథ ఏంటో తెలియక నాయకులు, అధికారులతో పాటు సామాన్య ప్రజలకు కూడా తల గోక్కుంటున్నారు. మరి ఈ బ్యానర్లు*

**ఏర్పాటు చేసిన మహానుభావుడు ఎవరో కానీ జాతీయ రహదారులు వెంబడి ఈ బ్యానర్లు ఉండడంతో ఇప్పుడు ఎక్కడ చూసినా అదే చర్చ,,,**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**




తెల్లటి బ్యానర్ అందులో ఎర్ర మిరపకాయతో కార్టూన్‌ను ఏర్పాటు చేసి, అందులో కొంచెం వెటకారాన్ని జత చేసి జాతీయ రహదారికి విరువైపులా ఉమ్మడి జిల్లాలో ఏ మహానుభావులు ఏర్పాటు చేశారు కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యానర్ల వెనుక ఉన్న మర్మమేంటో తెలియక అనేకమంది తికమక పడుతున్నారు. మరి ఇలాంటి బ్యానర్లు భారీగా ఖర్చుపెట్టి ఉమ్మడి జిల్లాలలో వందలాదిగా ఏర్పాటు చేశారంటే మరి దీని వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. అరెతాయ్ ఇట్టానే చూస్తూ ఉండు అంటూ వెటకారం తో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారుల్లో ప్రయాణించే వాహనదారుల చూపు అటువైపు మరలతుంది. ఎంతో ఆకర్షణగా ఏర్పాటు చేసిన ఈ బ్యానర్ లను చూడడం ఒక ఎత్తు అయితే జాతీయ రహదారుల్లో ఏర్పాటు చేయడం వలన

మిగతా 2లో

## పేదరైతుకు వరం.. చీని చెట్ల పెంపకం

### -జిల్లా వ్యాప్తంగా రూ. 6.75 కోట్ల ఖర్చుతో 1866 మంది రైతులకు చెందిన 2,480 ఎకరాల్లో చీనిచెట్ల సాగు

### -ఉపాధి హామీ పథకంలో లాభాలు పొందుతున్న రైతు

### -జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పని దినాలు - కలెక్టరు విజయరామరాజు

**కడప మేజర్ న్యూస్:** పలురకాల విఫత్తులతో ఆర్థికంగా సతమతమవుతున్న రైతాంగానికి.. రాష్ట్ర ప్రభుత్వం "జాతీయ ఉపాధి హామీ పథకం" ద్వారా అందిస్తున్న ప్రోత్సాహం.. వారికి కొండంత ఆర్థిక బలాన్ని అందిస్తోంది. అందులో భాగంగా చేపట్టిన చీనిచెట్ల పెంపకం, సత్ఫలితాలను ఇస్తోంది. చీనితోటల సాగు ఫలితంగా సన్నచిన్న కారు రైతు కుటుంబాలు ఆర్థిక ఎదగుదలతో పాటు.. ఎంతో మందికి ఉపాధినందిస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం ప్రకారం జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని కల్పనతో పాటు వ్యక్తి గత ఉమ్మడి ఆస్తుల ఏర్పాటులో భాగంగా చేపట్టిన పనులు కేటగిరి "బి"కి సంబంధించి వ్యక్తి గత ఆస్తుల అభివృద్ధి చేసేందుకు గాను ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసందానం చేయడమైనది. ఈ పనుల్లో భాగంగా 5 ఎకరాల లోపు భూమి కల్గిన రైతులకు మరియు దుర్భలమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు చీని చెట్ల ద్వార చేపట్టి సుస్థిర ఆదాయ మార్గాల ద్వారా వారు జీవనోపాధి పొందుటకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది.

**లాభాల బాటలో చీని చెట్ల సాగు**

2019-20 ఆర్థిక సంత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం క్రింద 1866మంది రైతులు 2,480 ఎకరాల్లో చీని తోటలు సాగు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అందిస్తున్న ఉపాధి పనులు, రాయితీలురైతులకు మరింత లాభదాయ కంగా మారాయి. దీంతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేయబడిన చీని సాగు కు మొగ్గు చూపుతూ ఉన్న ఊరిలోనే చక్కటి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.




**చీని పండ్ల తోటల పెంపకం ద్వార.. రైతు ముందంజ**

యర్రగుంట్ల మండలంలోని తిప్పలూరు గ్రామానికి చెందిన.. జాబ్ కార్డు హోల్డర్ పేర్ల బాలసుబ్బా రెడ్డి చీని చెట్ల సాగుద్వార ఉపాధి పొందుతూ ముందడుగు వేస్తున్నారు. సాధారణ వ్యవసాయ రైతు అయిన పేర్ల బాలసుబ్బా రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డ తో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం ద్వార ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుంటున్నారు. అతి తక్కువ పెట్టుబడితో, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ, ఆర్థిక సహకారంతో తనకున్న 3.98 ఎకరాల పొలంలో చీనిచెట్లు సాగుచేసి మెరుగైన జీవనో పాధి పొందుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార పెంపకం కోసం 2019-2020 ఆర్థిక సంవత్సరంలో యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన పేర్ల బాలసుబ్బా రెడ్డికి చీనీచెట్లకి అంచనా వేయగా 3.98ఎకరాలకు గాను చినీ చెట్లు సాగు చేసేందకు అంచనా

మిగతా 2లో

# గెలుపే లక్ష్యంగా వైకాపా కీలక సమావేశం

## -సమావేశానికి తరలివెళ్లిన పులివెందుల వైకాపా శ్రేణులు




**పులివెందుల మేజర్ న్యూస్:** గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికలకు అవలంబించవలసినటువంటి వ్యూహాలకు సంబంధించి మంగళవారం తాడేపల్లిగూడెం లోని సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశానికి పులివెందుల వైకాపా శ్రేణులు తరలి వెళ్లారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ విజయమే లక్ష్యంగా సిద్ధం చేసినటువంటి వ్యూహాలను అమలు చేసేందుకు అవలంబించవలసినటువంటి విధివిధానాలపై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేస్తూ విజయ అవకాశాలను మరింత మెరుగుపరిచేందుకు మరియు ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను ముఖ్య నేతలను సమయుక్తం చేసే చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయగా 175 నియోజకవర్గాల నుండి సుమారు 2500 మంది మండల స్థాయి నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రేణులు అత్యంత ఉత్సాహంగా పాల్గొనగా పులివెందుల నుండి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప జె సి ఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్ చంద్రమౌళి వేముల మండల వైకాపా నాయకులు సాంబశివారెడ్డి మొదలగు వైకాపా బృందంతో కూడినటువంటి శ్రేణుల హాజరు కాగా వై నాట్ 175 లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రేణులకు మన గెలుపే లక్ష్యంగా సైనికుల పనిచేయాలని దిశా నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ఐటి కళాశాలలో పూల్ క్యాంపస్ ఎంపికలు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి అకాడమి డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున టెక్ మహీంద్ర కంపెనీ వారు బిపిఓ ఉద్యోగాల కొరకు నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు కడప జిల్లా వ్యాప్తంగా 357 మంది హాజరు అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఏపిఐటిఏ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూ ముగిసే సరికి 57 మంది ఎంపికైనట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి 2.2 నుండి 3.2. ల్యాక్స్ ప్యాకేజీ వుంటుందని టిపిఓ రఫీ తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డిలు, తదితరులు అభినందించారు.

# ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఎంసీఏంసి కమిటీలు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తాయి

**అన్నమయ్య కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ మరియు ఎంసీఎంసీ కమిటీలు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తాయని మాస్టర్ ట్రైనర్ గుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్ నందు ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ మరియు ఎంసీఎంసీ కమిటీలలో పని చేయబోయే అధికారులు మరియు సిబ్బందికి, నోడల్ అధికారి (శిక్షణ) ధనలక్ష్మి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కడప జిల్లా కో-ఆపరేటివ్ అధికారిగా ఉన్న గుర్రప్ప మాస్టర్ ట్రైనర్గా అన్నమయ్య జిల్లాకు వచ్చి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల ఖర్చు యొక్క గరిష్ట పరిమితిని భారతదేశ ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుందన్నారు. ప్రతి అభ్యర్థి యొక్క ఖర్చులను వ్యయ పర్యవేక్షణ కమిటీ నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిఎంసి కమిటీ గురించి మాట్లాడుతూ... ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలను తమ ప్రచారాలకు వాడుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మీడియాను పర్యవేక్షించి స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ఎంసిఎంసి కమిటీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి నాగరాజు, జిల్లా కోపరేటివ్ ఆడిటర్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆడిట్ అధికారులు, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# రైతు పక్షపాతి సీఎం జగన్

## -రైతన్నలకు కొండంత అండగా వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్

## -రైతన్నలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం జగన్



**అన్నమయ్య మేజర్ న్యూస్:** రేపు రైతన్నల ఖాతాలలో వైఎస్ఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ జమ చేయనున్న జగనన్న రైతు పక్షపాతిగా సీఎం జగన్ పేరొందారని ఎన్నికల ముందు ప్లీనరీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వ్యవసాయానికి దన్నుగా ఉండేందుకు తన మ్యానిఫెస్టోలో పెట్టుబడి నిధి క్రింద నాలుగు సంవత్సరాలకు ఏటా ప్రతి రైతుకు రూ12,500 చొప్పున రూ 50 వేలు అందిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికలు అయిన తరువాత రైతు సంక్షేమం దృష్ట్యా రూ 12,500ను రూ.13,500 చేసి ఐదేళ్ల పాటు అందించాలని నిర్ణయించారు. ఏటా రూ 13,500 చొప్పున ఐదేళ్లకు గాను రూ.67,500 ను అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికి నాలుగేళ్లకు గాను రూ.54 వేలు, ఐదవ ఏడాదిలో తొలి విడత రూ.7,500 జమ , రెండవ విడతలో రూ 4వేలు జమ కాగా, ప్రస్తుతం రూ 2 వేలు జమ కానుంది. మొత్తం అంతా కలిపి రూ.67,500 అర్హులైన ప్రతి రైతుకూ లబ్ది చేకూరినట్లవుతుంది. వైఎస్ఆర్ రైతు భరోసా- పి ఎం కిసాన్ సమ్మాన్ ద్వారా రాయచోటి నియోజకవర్గంలో ఐదేళ్లలో పొందిన లబ్ది:రూ 274 కోట్ల రాయచోటి నియోజక వర్గంలో సంవత్సరానికి దాదాపుగా వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా రూ.50 కోట్లు చొప్పున రైతుల ఖాతాలలో జమ అయ్యాయి. ఐదవ ఏడాది తొలివిడత, రెండవ విడతలతో కలిపి రూ.266 కోట్లు పెట్టుబడి నిధి కింద రాయచోటి నియోజక వర్గం పరిధిలోని రైతులకు జమ కాగా, ఇప్పుడు జమ కానున్న మూడవ విడతలో రూ 8.13 కోట్ల లబ్ది తో కలిపి 274 కోట్లను రాయచోటి నియోజక వర్గంలోని రైతులు లబ్ది పొందడం జరుగుతుంది. తుఫాను వచ్చిన సమయంలో ఆ సంవత్సరం పూర్తిగా రూ.50 కోట్లు పంట నష్ట పరిహారం రాయచోటి నియోజక వర్గం రైతులకు జమ చేయడం జరిగింది. చెప్పింది చెప్పినట్లుగా సీఎం జగన్ చేసి నిరూపించారు.

# ఇదేందయ్యా ఇదీ!

**(మొదటి పేజీ తరువాయి)** ఆ బ్యానర్లనే చూస్తూ ఉంటే కథ కంచికి చేరే అవకాశం మెండుగా ఉన్నాయి. ఇటువంటి బ్యానర్లు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేశాయాలేక ఏవైనా స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేశాయా లేక ఇతరులు ఎవరైనా ఏర్పాటు చేశారో ఎవ్వరికి అంతు పట్టడం లేదు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడం ఇలాంటి బ్యానర్లు దర్శనమిస్తుండడంతో మరి ఇందులో మర్మం ఏంటో అర్థంకాక ప్రజలు ఈవిషయం ఏందో తెలుసుకునేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**ఎన్నికల సమయంలోనే ఎందుకు?**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతుండగా ఈ సమయంలో ఇలా వెటకారంతో కూడిన బ్యానర్లు జాతీయ రహదారిపై భారీగా ఏర్పాటు చేయడం వెనక ఏదో వ్యూహం ఉందని, మరి అది ఎవరి వ్యూహమో తెలియదుగాని ఈ బ్యానర్లు ఏర్పాటుకు మాత్రం భారీగానే ఖర్చు చేస్తున్నారు. కొందరు ఎలక్షన్ సమయంలో ప్రజల దృష్టి మరల ఇచ్చేందుకు రాజకీయ నాయకులు ఏర్పాటు చేస్తున్నారని, మరికొందరు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఇలా చేస్తున్నారని, మరికొందరు స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులు అందరిని తమ వైపునకు తిప్పుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఇంత చర్చకు దారి తీస్తున్న అరెత్తాయ్ బ్యానర్లు వేసిన మహానుభావులు ఎవరో తెలియదు కానీ బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడో తెలియక సినీప్రియులు ఎంతగా బాహుబలి 2 కోసం ఎదురు చూశారో, అంతకంటే ఎక్కువగా ప్రస్తుతం ఈ బ్యానర్ల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ఆకర్షణతో పాటు అపాయము ఉంది,,,**

జాతీయ రహదారిలో ఆకర్షణగా వేసిన అరెత్తాయ్ ఇటు చూస్తూ ఉండు అనే బ్యానర్ల వలన ప్రమాదం పొంచి ఉంది. వాహనదారులు ఆ బ్యానర్లో ఏదో విషయం ఉందని చూసే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఉమ్మడి జిల్లాల్లో అనేక ప్రాంతాలలో ఈ బ్యానర్ లు దర్శనమిస్తుండడంతో అధికారులు వీటిపై ఆరాతీసి ఎవరు ఏర్పాటు చేశారు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు. ఇంతకీ ఈ అరెత్తాయ్ ఇట్టానే చూస్తూ ఉండు అనే బ్యానర్లు వేసిన వారు ఎవరో గాని ప్రజల మెదడుకు మేత పెడుతున్నారు. మరి ఈ బ్యానర్ల వెనుక మర్మం ఏంటో తెలియాల్సి ఉంది.

# కర్ణాటక మద్యం సీజ్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కారులో కర్ణాటక మద్యం తరలిస్తున్న నిందితున్ని మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ శేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. నందలూరు కు చెందిన నవీన్ కుమార్(35) 20 కర్ణాటక మద్యం ఫుల్ బాటిల్ తీసుకుని వస్తుండగా, మదనపల్లి బెంగళూరు రోడ్డులోని బార్డర్ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో నిందితుడు మద్యంతో సహా పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితుని వద్ద రూ 20 వేల విలువచేసే కర్ణాటక మద్యం, కారును సీజ్ చేసిపోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది అన్నారు. విచారణ అనంతరం అతనిపై అక్రమ మద్యం తరలింపు పై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

# పేదరైతుకు వరం.. చీని చెట్ల పెంపకం

**(మొదటి పేజీ తరువాయి)** మొత్తం రూ:4,73,588/- లుగా నిర్ణయించడమైనది. జాబ్ కార్డు ద్వారా 254 రోజులు పనిదినాలు కల్పించి16.09.2019న పని ప్రారంభించడమైనది. అందుకు మొత్తం రూ.1,36, 183ల ఖర్చు వెచ్చించడం జరిగింది. చీనీ చెట్లు చేపట్టక ముందు వేరు శనగ, నూగు, వరి లాంటివి సాగు చేసేవారని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి తెలుసుకొని చీనీ చెట్ల పెంపకం చేపట్టిన అనంతరంమంచి లాభాలు కూడా వస్తున్నాయి.. ఉపాధి హామీ పథకం ద్వార చీనీ తోటపెంపకం చేపట్టిన అనంతరం రైతు పేర్ల బాలసుబ్బా రెడ్డి తనకున్న 3.98 ఎకరాల భూమి లో 398 చీనీ మొక్కలను నాటి వాటికి వర్మి కంపోస్టు, మామూలు ఎరువులు వాడడం వల్ల మంచిదిగుబడి తో పాటు మంచి ఫలితాలతో పాటు ఇప్పటికి రూ:7,78000/లు ఆదాయం కూడా చేకూరింది. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయబడిన చీనీ చెట్ల పంటలను సాగు చేసుకొని తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చు. ఆసక్తి ఉన్న వారు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి డ్వామా పిడి యాదుభూషణ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం ప్రకారం పని కోరిన వారికి పని కల్పించడం జరుగుతోంది. జిల్లాలో ఈ పథకం ద్వార 2,480 ఎకరాల్లో చీనీ పంటల పెంపకం సాగులోకి తెచ్చాము. యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన జాబ్ కార్డుదారుడు పేర్ల బాల సుబ్బా రెడ్డి ఈ పథకాన్ని చక్కగా సద్వినీ యోగం చేసుకుట్టున్నాడు ఇప్పటి వరకు అతనికి 255 పనిదినాలు కల్పించి రూ:1,36,183/- లువేతనాలు చెల్లించడం జరిగింది..

# కోళ్ల అమ్మకాలు నిలిపేద్దాం...

**(మొదటి పేజీ తరువాయి)** పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరు కూడా శుభకార్యాలలో కీడు కార్యాలలో కూడా చికెన్ పూర్తిగా దూరంగా ఉంచాలని ఒకరికి ఒకరు వాటిని గిఫ్టుగా ఇచ్చుకోవడం కానీ బంధువులకు ఇవ్వడం కానీ చేయకూడదని ప్రజలలో కచ్చితంగా చైతన్యం రావాలని చైతన్యం వచ్చినప్పుడే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని ముఖ్యంగా నెల్లూరు జిల్లా నుండి ప్రస్తుతము ఎటువంటి పరిస్థితులలో కోళ్లను రవాణా చేయకుండా నిలువరించాలని అనునిత్యము పశుసంవర్ధక శాఖ అధికార యంత్రాంగము మరియు పోలీస్ ఫారెస్ట్ అధికారులను నిరంతరం అప్రమత్తత చేస్తూ సాక్షాత్తు జిల్లా అధికారి పర్యవేస్తుండడం బర్డ్ ఫ్లో వ్యాధిపట్ల వారి నిబద్ధతను తెలియజేస్తుంది. చిట్వేలిలో అత్యంత అనుభవజ్ఞుడు నిరంతరం ప్రజలకు దగ్గరగా సేవ చేయాలని దృఢ సంకల్పం ఆలోచన ఉన్న వ్యక్తి కేడి వరప్రసాద్ ఉండడం తన సిబ్బందిని ఆయన అప్రమత్తత చేస్తూ ఉండడం గమనార్హం పూర్తిగా అన్నమయ్య నెల్లూరు జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు వ్యాధి విస్తరించకుండా ఉండాలి అంటే ఫారెస్ట్ పోలీస్ అధికారులతో పాటు అనుంపల్లి గ్రామ ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వారు సూచించడం జరిగింది మీ అప్రమత్తతే అన్నమయ్య జిల్లా మొత్తానికి మంచి జరుగుతుందని తెలియజేయడం జరిగిందివ్యాధి రాకుండా నివారించడంలో ఇప్పటివరకు విజయం సాధించారని ఇలాగే కొనసాగాలని ప్రజలు కోరుచున్నారు. ఎవరైనా కోళ్లను నెల్లూరు జిల్లా నుంచి రవాణా చేసినట్లు తెలిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొదలకూరు మండలంలో పూర్తిగా కోళ్లను చికెన్ షాపులను పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలియజేశారు ఈ వ్యాధి కోళ్ల నుంచి మనుషులకు సంక్రమిస్తుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కోళ్లు విక్రయాలను మూడు నెలల పాటు నిలిపేద్దాం మనల్ని మనం కాపాడుకుందాం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై విజయ భాస్కర్ జిల్లా వ్యాధిని నిర్ధారణ ప్రయోగశాల కడప సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్ కేడి వరప్రసాద్ డాక్టర్ భువనేశ్వరి గోపాలమిత్రాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా భ్రమరాంబిక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**-ప్రత్యేక పూజలు అందుకున్న, - యు సి ఐ ఎల్ ఉద్యోగస్తులు**



**వేముల మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం బెస్తవారిపల్లి సమీపాన శ్రీ భ్రమరాంబిక దేవస్థా నంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించగా మంగళవారం యుసిఐఎల్ ఉద్యోగులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శ్రీ భ్రమరాంబిక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వైకాపా నాయకులు వేల్పుల రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ భ్రమరాంబిక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితులచే శాశ్వతంగా సాంప్రదాయబద్ధంగా విశేష పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించగా యు సి ఐ ఎల్ ఉద్యోగస్తులు ఏఎమ్‌డి ఎంప్లాయిస్ పాల్గొని పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా యూసీఐఎల్ ఉద్యోగస్తులు మాట్లాడుతూ వేముల మండలంలోని వేల్పుల సమీప గ్రామాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలతో వేల్పుల రాము ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు అందుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుసిఐఎల్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలకు ప్రవేశం లేదని బోర్డు ఏర్పాటు చేయాలి



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులో ప్రొద్దుటూరు రోడ్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నందున భారీ వాహనాలకు చాలా ఇబ్బందికరంగా ఉందని దువ్వూరు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దువ్వూరు నుంచి ప్రొద్దుటూరు కి వెళ్లాలంటే కేసి కెనాల్ ఆయకట్టు రోడ్డుమీద వెళుతున్నారు. ఆ రోడ్డు మీద భారీ వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని చుట్టుపక్క నివసిస్తున్న వారి తోపాటు దువ్వూరులో ట్రాఫిక్ పూర్తిగా ఇబ్బందికరంగా ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు. సంబంధించి అధికారులు, పోలీసులు అధికారులు జోక్యం చేసుకొని భారీ వాహనాలను, కొద్ది రోజులపాటు దువ్వూరు మీదుగా వెళ్లకుండా మైదుకూరు మీదుగా వెళ్లేటట్లు బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా..జగనన్న ఆరోగ్య సురక్ష



**సిద్దవటం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసాను కల్పిస్తూ ప్రజల వద్దకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను అందిస్తోందని ఎంపీడీఓ ఉమామహే శ్వరరావు తెలిపారు. సిద్దవటం మండలం వంతాటిపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ కొంగా జయలక్ష్మి అధ్యక్షతన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆరోగ్య సురక్షా క్యాంపులలో ప్రజలు విరివిగా పాల్గొని వైద్య సేవలను పొందారన్నారు. వైద్య నిపుణులైన శైనీషారోన్, రంగలక్ష్మి, జి. శ్రీనివాసులరెడ్డి, రహెమాన్, ఆప్తాల్మిక్ కిరణ్ బాబు, వైద్యులు, వైద్య సిబ్బంది అన్నీ రకాల పరీక్షలు, చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారన్నారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 305 మంది పేషంట్లు వైద్య సేవలను పొందారన్నారు. అలాగే 19 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. వీరిలో 5 మందికి ఆపరేషన్ కు రెఫెర్ చేశారన్నారు. 31 మందికి కంటి అంద్దాలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, గ్రామ కార్యదర్శులు సునీతా, సంధ్య, పి. కొత్తపల్లి సీహెచ్ సూపర్వైజర్ రామ్మోహన్, సీహెచ్ఓలు సంధ్య, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 29 న ఉచిత కంటి వైద్య శిబిరం

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని కలిచర్ల రెవిన్యూ గ్రామ పరిధిలో వెలసిన మౌలాకాపహాడ్ వద్ద శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 29న ఉచిత కంటే వైద్య శిబిరం నిర్వహించబడునని మౌలాకపహాడ్ సొసైటీ చైర్మన్ కడప అమీన్ పే దర్గా పీఠాధిపతి భారీ ఫిల్లా హుస్సేనే తెలిపారు. అలాగే రాత్రి సమయంలో గంధం ఊరేగింపు తర్వాత పాట కచేరి నిర్వహించబడును అన్నారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు .

# అంగరంగ వైభవంగా శ్రీనల్లవీర గంగాభవానీ జాతర

**- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**- ఎద్దుల పరుషకు సిటియం ప్రత్యేక గుర్తింపు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం సి.టి.యం గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీనలవీర గంగాభవానీ అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.ఇందులో భాగంగా సోమవారం రాత్రి తిరుణాల జరగగా మంగళవారం పగలు తిరణాల కొనసాగింది. జాతరను పురస్కరించుకొని సిటిఎం గ్రామంలోని ప్రజలుడీలు, బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించి కృపాకటాక్షానికి పాత్రులు అయ్యారు.జాతరను పురస్కరించుకొని ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు మరియు సర్పంచ్ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఆనంద పార్థసారథి మరియు ఎంపిపి ఈ.రెడ్డెమ్మ వెలుగు చంద్రల పర్యవేక్షణలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు.పగలు తిరుణాలలో భాగంగా కళ్ళిపాటు,అమ్మవారి ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి.బుధవారం దోపు తిరుణాలతో వేడుకలు ముగియనున్నాయి.ఈ నేపథ్యంలో మండలం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకుని కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు.సోమవారం రాత్రి తిరునాలలో భాగంగా పెద్ద ఎత్తున భక్తులు కట్టిన చాందిని బండ్లు తిరునాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అదేవిధంగా వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, రాజకీయ నాయకులు,ప్రముఖులు,అమ్మవారిని దర్శించు కోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరు వారి కోరికలను కొంగుబంగారం చేసే చల్లని తల్లిగా నల వీర గంగ భవాని అమ్మవారు గత 300 సంవత్సరాలుగా భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నారని తెలిపారు.ఏడాదికి ఒకసారి జరిగే జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతాయని,అమ్మవారిని దర్శించుకోవటానికి నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లావ్యాప్తంగా భక్తులు రావడం జరుగుతుందని గుర్తుచేశారు.నేటి నుండి మార్చి 3వ తేది వరకు ఎద్దుల పరుష కొనసాగనుంది.వివిధ ప్రాంతాల రైతుల రాక ప్రారంభమైంది.వాలంటీర్లు పవన్,మనోజ్,శ్రీకాంత్,మనోహర్, శ్రీకాంత్,లోకేష్,మహేష్,వెంకట రెడ్డి,నరేంద్ర మరియు ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

# 14వ తేదీకి చర్చలు వాయిదా

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మంగంపేట ఏపీఎండిసి నందు ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విషయమై హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరగవల సిన చర్చలు మార్చి 14వ తేదీకి వాయిదా వేయడం జరిగింది. అవుట్సోర్స్ ట్రైనింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం నందు జరిగిన లోటు పాట్లకు సంబంధించి హైదరాబాద్ లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెంట్రల్ వారి వద్ద చర్చలు జరగడం జరిగింది. ఈ సమావేశానికి రాలేమని 9వ తేదీన యూనియన్‌తో చర్చలు ఉన్నాయని,మార్చి నెల తొమ్మిదో తేదీన సమాన పనికి సమాన వేసనం సమస్య పరిష్కారం అవుతుందని లేబర్ కమిషనర్‌కి ఏపీ ఎండిసి యాజమాన్యం తెలియజేశారు. ఇందుకు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మార్చి నెల 14వ తేదీకి చర్చను వాయిదా వేయడం జరిగింది. ఈ చర్చల్లో పోరాట కమిటీ జేఏసీ ద్వారా రిటర్మెంట్ అయిన కార్మికులు గ్రాడ్యువిటి అమౌంట్ చెల్లించాలని లేబర్ కమిషన్ వద్ద డిమాండ్ పెట్టడం జరిగిందనీ పోరాట కమిటీ జేఏసీ తెలియజేసింది. ఈ చర్చల్లో రాజ వర్మ, అరవింద్, కే సుబ్రహ్మణ్యం, బుజ్జి అంకయ్య బాబు, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.



# బతుకు పోరులో దర్జీలు - పాలకులు మారినా మారని తలరాతలు

**- నేడు టైలర్స్ డే**



**చక్రాయపేట- మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు మారినా పాలకులు వేరైనా దర్జీల బతుకు పోరులో తలరాతలు మారలేదు. సమాజంలో జీవన యానం కోసం చాలామంది టైలరింగ్ వృత్తిని ఎంపిక చేసుకుంటారు. కుటుంబ పోషణ తో పాటు బతుకు తెరువు కూడా సాగిస్తూ ఎన్నో కష్టాలు ఒడిదుడుకులు దర్జీలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రపంచవ్యాప్తంగా టైలర్స్ డే జరుపుకుంటున్న టైలర్లకు ప్రత్యేక ధన్యవాదములు. టైలరింగ్ జీవన విధానం గురించి వివరాల్లోకి వెళితే.. అదిరేటి డ్రెస్సు మీరేస్తే అన్న పాట వింటే టైలర్ గుర్తు వస్తారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 28 వ తేదీన ప్రపంచ టైలర్స్ డే జరుపుకుంటున్న వారి తగ్గ ఫలితం వారు అందుకోలేక పోతున్నారు. ఇంటిల్లిపాదికి ఉపాధి కల్పించే ఏకైక మార్గం టైలరింగ్ అని చెప్పవచ్చు. జీవనయా నంలో టైలరింగ్ వృత్తి కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడు తుంది. టైలర్ వృత్తి చేపట్టిన ప్రతి ఒక్కరూ కుటుంబ పోషణలో భాగస్వాములు అవుతారు. భర్త ఉద్యోగి లేదా వ్యాపారి లేదా నిరుద్యోగి యానం కోసం ఏ వృత్తి చేస్తున్న వారికి అండగా భార్యలు లేదా వారి కుటుంబ సభ్యులు పోషణలో వారి వంతు కృషి చేస్తారు. దీన్ని బట్టి చూస్తే టైలరింగ్ వృత్తికి ఘనమైన చరిత్ర ఉంది. సమాజంలో సామాన్యుడు మొదలు అత్యున్నత స్థానం వరకు అలంకరించే అమాద్యులు, అధికారులు, సినీ కళాకారులు దర్జీ వృత్తిదారులతో సంబంధాలు ముడిపడి ఉన్నాయి. వారి నుంచి బజ్జీలు కలిగేది ప్రశంసలు మాత్రమే. దర్జీ వృత్తికి వయసు మళ్లీనా కంటి చూపు ఉంటే చాలు బతుకు పోరులో తన వంతు పాత్ర పోషిస్తారు. వందేళ్ళ క్రితం సూది దారం ఉపయోగించి చేతితో దుస్తులు తయారు చేసేవారు. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన విలియమ్స్ హౌ వే తన భార్య దుస్తులు కుట్టుకునేందుకు అవస్థలు గ్రహించారు. 1846లో తన దేశంలో 11 నెలల పాటు ఎంతో శ్రమించి కష్టపడి ఫిబ్రవరి 28వ తేదీన కుట్టు మిషన్ కనుగొన్నారు. అప్పటినుంచి మిషన్లు వినియోగంలోకి వచ్చాయి. అందువల్లనే ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా దర్జీల దినోత్సవం జరుపు కుంటున్నారు. సమాజంలో ఎంతోమంది దర్జీలు వారి బతుకు తెరువు కోసం కష్టపడు తున్నారు. వీరందరూ ప్రభుత్వ ఆదరణ కోసం ఎదురుచూ స్తున్నారు. వైసిపి ప్రభుత్వం ఏటా అర్హత కలిగిన టైలర్ కు ఏడాదికి రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. ఇందుకు టైలర్స్ నుంచి కూడా హర్ష వ్యక్తం అవుతోంది. ఇదే తరహాలో టైలర్స్ కు మరింత చేయూత అందించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా పలువురు టైలర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తగినంత ప్రోత్సాహం లేకపోవడంతో తమ జీవితాలు దర్జావృత్తికి దూరమవుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి ప్రస్తుతం ఫ్యాషన్ రంగం విస్తరించడం.

అందుకు దీటుగా షో రూమ్ లో ఏర్పాటు కావడంతో కొంతమంది టైలర్స్ ఆర్థిక అభివృద్ధి సాధించలేకున్నారు. దశాబ్దాల కాలం పాటు తమ హక్కుల కోసం ప్రభుత్వ ఆదరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో వేలాదిమంది శ్రీ పురుషులు యువత టైలరింగ్ ఆధారపడి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. టైలర్ల అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేయాలన్నారు. నివాస స్థలాలతోపాటు ఇల్లు నిర్మించుకునేందుకు కేటాయించాలన్నారు. నేతన్నల తరహాలోనే 50 ఏళ్లకు పింఛన్లు, పిల్లల చదువులకు ఫీజుల చెల్లింపులో రాయితీలు, విద్యుత్ చార్జీల విషయంలో రాయితీలు కల్పించాలని వారు కోరుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం స్పందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాశివరాత్రికి 90 బస్సులు ఏర్పాటు

### -కడప డిపో మేనేజర్ కే. దిలేశ్వరరావు



**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామ సమీపంలోని లంకమల్ల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజయ్య స్వామిని మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా స్వామి వారిని సందర్శించే భక్తుల సౌకర్యార్థం కడప ఆర్టీసీ బస్టాండ్ నుంచి నిత్యపూజ కోనకు 80 బస్సుల నుంచి 90 బస్సులు నడుపుతున్నామని కడప ఆర్టీసీ డిపో మేనేజర్ కే.దిలేశ్వరరావు తెలిపారు. సిద్దవటం గ్రామ శివారులోని ఈద్గా మైదానాన్ని మంగళవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి మహెూత్సవాల్లో భక్తులు సిద్దవటం నుంచి నిత్యపూజ కోనకు వెళ్లేందుకు ఈద్గా మైదానం వద్ద బస్సులు సిద్ధంగా ఉంచడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు.

## రాంప్రసాద్ రెడ్డి విజయానికి కృషి చేయండి



**అన్నమయ్య మేజర్ న్యూస్:** రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశామని సుగవాసి కుటుంబం సమిష్టి కృషితో రాంప్రసాద్ విజయానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి సుగవాసి ప్రసాద్ బాబులు చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఇరు కుటుంబాలు సమన్వయముతో ముందుకెళ్లాలని విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు

## నేటి బిసి సభను విజయవంతం చేయండి..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** నేడు రాయచోటిలో జరిగే జయహెూ పిసి బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ తంబళ్లపల్లె అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కోరారు. మంగళవారం అయన ములకలచెరువు, బి కొత్తకోట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటిలో జిల్లా స్థాయి జయహెూ బీసీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు తంబళ్లపల్లెట నియోజకవర్గంలోని 6 మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తెదేపా అభిమానులు తప్పక హాజరు కావాలన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చరిత్ర తెలుసుకొని మాట్లాడు శివచంద్రారెడ్డి

### ...తీవ్రంగా స్పందించిన నాలుగవ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి



**ప్రొద్దుటూరు,అర్బన్ మేజర్ న్యూస్:**తన కుటుంబ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, ప్రొద్దుటూరు తాలూకాలో అప్పట్లోనే తాము 350 ఎకరాల భూము లకు ఆసాములమని, ప్రజాసేవలో, వ్యాపారాల్లో నష్టం రావడంతో తన భూములను, తన ఇంటిని అమ్మి వడ్డీతో సహా అప్పులు కట్టానని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన నేను ఐపి పెట్టానని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడడం అవివేకమని నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై పాత్రికేయ సమావేశంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవాకులు, చవాకులు మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. నన్నే మాట్లాడతావా అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. మీ కొత్తపల్లి పంచాయతీలో కూడా నేను కాంట్రాక్టులు చేశానని, తన కుటుంబానికి ప్రతి నెల 15 లక్షలు జీతాలుగా వస్తాయని, తాను ఎవరికి ఎటువంటి బాకీ లేనని అన్నారు. సర్పంచ్‌గా ఉంటూ ప్రతి దానికి ప్రజల వద్ద నుంచి సంతకం పెట్టాలంటే డబ్బులు వసూలు చేస్తున్న చరిత్రనీది అన్నారు. ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే అధికారులను సంప్రదిస్తారు. కానీ నీవుమాత్రం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో దర్బార్ నడుపుతూ ప్రతి ఒక్కరు తన దగ్గరికి రావాలని హుకుం జారీచేసి వారి వద్ద నుంచి డబ్బులు దండుకుంటున్నావని అన్నారు. సుందరాచార్యుల క్లబ్ వాళ్ళు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతి కోరితే తనకు ఐదు సెంట్ల స్థలం ఇస్తే సంతకం పెడతానని అన్న చరిత్ర నీది అన్నారు. సుందరాచార్యుల క్లబ్ వారి స్థలం విలువ అప్పట్లోనే సెంటు 10 లక్షలు పోయేదని అలాంటి స్థలాన్ని స్వాధీనం చేసుకున్న చరిత్ర నీదన్నారు. స్థానిక శాసనసభ్యులు నీ అవినీతి భరించలేక పిలిచి మందలించినందుకు ఆయనపై కక్షకట్టావన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కాళ్ళవేళ్ళపడి బతిమాలి రాచమల్లుతో రాజీచేసుకుని బిల్లులు చేయించుకున్న చరిత్ర నీది అన్నారు. నీకు సాయం చేసినవారిపై పోటీ చేస్తానని, తాను ఎమ్మెల్యే క్యాండిడేట్ అని ప్రచారం చేసుకోవడం దౌర్భాగ్యం అన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కడప వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు సురేష్ బాబు ప్రొద్దుటూరుకు వచ్చి రాచమల్లు తమ కాండిడేట్ అనిప్రకటించి శంఖారావం చేసిన విషయం మర్చిపోతున్నావన్నారు. ఇప్పటికైనా బుద్ధిగా ప్రవర్తించడం నేర్చుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో వైసిపి అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీరంగనాథుడి కళ్యాణ వైభోగం

### -గజవాహనంపై రంగనాథుడు భక్తులకు దర్శనం





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో ఎంతో ప్రతిష్టగాంచిన శ్రీరంగ నాథుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం దేవదేవుని కళ్యాణ వైభోగం భక్తులకు కన్నుల కలువిందుగా జరుగగా సాయంకాల సమయాన శ్రీరంగనాథుడు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పులివెందులలో అంగరంగ వైభవంగా జరుగుతున్నటువంటి శ్రీ రంగనాథుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలు మేల వాయిద్యాలయ నడుమ కళ్యాణ వైభోగాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. రోహితులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో మంగళ సూత్రాలను భక్తులకు చూపించి స్వామివారి చేతికి తాకించి అమ్మవారి మెడలో వేయగా స్వామివారి కళ్యాణాన్ని భక్తులు తిలకించి శ్రీరంగనామస్మరణతో పరవశం పొందారు. కళ్యాణ దుర్గానికి చెందిన చల్ల నారాయణస్వామి ఉమాదేవి శాశ్వత కళ్యాణ ఉభయదారుల దంపతుల తో కళ్యాణ్ కార్యక్రమాలు కొనసాగగా చెల్లా రమేష్ బాబు సుధా దంపతులు 80000 రూపాయలు విలువచేసే తిరునామము రంగనాథునికి బహుకరించారు సాయంకాల సమయాన స్వామి వారు శ్రీ రంగనాథుడు సతీసమేతుడై గజవాహనంపై పట్టణ పురవీధులలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు కార్యకర్తలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాలు అన్నింటిని ఆలయ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, మరియు ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు ఆలయ సిబ్బంది ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురం జర్నలిస్ట్ మీద గెలిచిన బద్వేల్ జర్నలిస్ట్ క్రికెట్ జట్టు





**కలసపాడు మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలోని ఆర్ డి టి స్టేడియంలో ఈనెల 26 నుంచి మార్చి 3 వ తేదీ వరకు రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ పోటీలలో పాల్గొన్న బద్వేల్ జర్నలిస్టుల జట్టు 27వ తేదీ అనంతపురం - బి జట్టుతో తలపడి విజయం స్వంతం చేసుకుంది. బద్వేల్ జట్టు కెప్టెన్ ఖాజావలి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోవడం జరిగింది. ఓపెనర్స్ గా మైదానంలోకి దిగిన శంకర్, సన్నీ ప్రత్యర్థి అనంతపురం జట్టను హడలెత్తించారు. శంకర్ 6 సిక్సర్లు, 21 ఫోర్ లతో మొత్తం 121 పరుగులు సాధించి నాట్ అవుట్ గా నిలిచి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నాడు. శంకరు కు తోడైన సన్నీ 47 పరుగులు సాధించి జట్టు విజయానికి దోహద పడ్డాడు. సెంచరీ పూర్తి చేసి అద్భుత ప్రదర్శన కనబరచిన శంకర్ ను మాజీ మంత్రి, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు మచ్చా రామలింగా రెడ్డి అభినందించారు. బద్వేల్ జట్టు 3 వికెట్ల నష్టానికి 20 ఓవర్లకు 204 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ప్రత్యర్థి అనంతపురం జట్టు కూడా బలమైనదే. 205 పరుగులు టార్గెట్ గా తీసుకొని ఆట చివరి వరకు పోరాటపటిమ కనబరిచి ఓటమిని అంగీకరించింది. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్న శంకర్ ను బద్వేలు జట్టు ఇంచార్జ్ గురుస్వామి, మేనేజర్ బాలస్వామి, వైస్ కెప్టెన్ బ్రహ్మ, రాష్ట్ర క్రికెట్ పోటీల ఆర్గనైజింగ్ కమిటీ, పలువురు క్రీడాకారులు అభినందించారు.

## గండి క్షేత్రంలో అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్



**చక్రాయిపేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం గండి క్షేత్రము లో మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు పాడా ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. వాటిలో భాగంగా నూతన ఆలయాన్ని త్వరలో ముఖ్యమంత్రితో ప్రారంభించుటకు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజా స్వామి పూర్ణ ఫల స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి జెడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఏఈ నిఖిల్, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం

**పీలేరు మేజర్ న్యూస్:** గ్రామీణ పీలేరు లోని మదనపల్లి రోడ్డులో ఉన్న గిరిజన బాలురగురుకుల పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజన గురుకుల పాఠశాల సెక్రటరీ జాకీర్ హుస్సేన్, సూపర్డెంట్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణతలు అవ్వాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు అలాగే ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పెద్దలను గౌరవించాలని ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్తు కోసం ఆలోచించి ఆ దిశలో పోవాలని ఆయన తెలిపారు.





# టీడీపీ, జనసేన కలిసి ఐకమత్యంగా పని చేద్దాం

## – తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయ చంద్రారెడ్డి

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయడానికి అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా పనిచేద్దామని తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డి కోరారు. మంగళవారం బి. కొత్తకోటలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ ఆహ్వానం మేరకు జయచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బేషజాలకు వెళ్లకుండా టిడిపి గెలుపుకు కలిసి రావాలని ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని అందుకు అనుగుణంగా రాష్ట్రజాతీయఅధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కు ఎలాంటి అన్యాయం జరగదని ప్రతి ఒక్కరిని ఆదరిస్తానని ఈ అరాచక వైకాపా పాలనలో ఐదేళ్లగా పడినటిడిపి నాయకులు పడిన ఇబ్బందులు తొలగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైకాపా నాయకులు మన తెలుగుదేశం పార్టీ నాయకుల్లో అపోహలు సృష్టించి మనకు మనకు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆ ఉచ్చులో పడరాదని హితవు పలికారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు విజన్ కలిగిన చంద్రబాబు నాయుడు ఆదేశాలు తూచా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రతి కార్యకర్త తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభ్యర్థి జయచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. లేదంటే ఈ వైకాపా మూకల పాలనలో సామాన్యుడు బతికి బట్ట కట్టే సమస్య లేదన్నారు. వైకాపా ఆడుతున్న మైండ్ గేమ్‌లో టిడిపి నాయకులు పడరాదని తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటే తంబళ్లపల్లె నియోజక వర్గం అభివృద్ధి తో అటు శాంతి సామరస్యాలతో ప్రజలు జీవిస్తారని చెప్పారు. జనసేన ఇంచార్జ్ సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గంలో వైకాపా నాయకులు అడ్డగోలుగా అన్ని వనరులను నిలువు దోపిడీ చేశారని మరోసారి అవకాశం ఇస్తే సామాన్య ప్రజానీకం భయభ్రాం తులతో దినదిన గండంగా మారుతాయని దీనిని దృష్టిలో పెట్టుకొని టిడిపి, జనసేన నాయకులు వైకాపా నాయకుల దౌర్జన్యాలు, అరాచకాలు, సహజ వనరుల దోపిడీని అరికట్టడానికి సైనికుల పోరాడి టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డిని రికార్డు మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. అంతకుముందు జయచంద్ర రెడ్డి బి. కొత్తకోటలోని టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలను వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగాపలకరించిఎన్నికల్లోతనకు సహకరించాలని భవిష్యత్తులో మీ కష్టనష్టాల్లో పాలుపంచుకుంటాననిహామీఇచ్చారు.ఆయనవెంట మండల టిడిపినాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దళిత నాయకుడుగా అంబేద్కర్ అని ప్రశ్న పత్రంలో ముద్రించిన వారిపై చర్యలు తీసుకోవాలి




**కడప మేజర్ న్యూస్** : పాఠశాల విద్య ఎఫ్ ఏ 4 పరీక్షలలో 8 వ తరగతి సోషల్ పేపర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని అవమాన పరుస్తూ దళిత నాయకుడు గా ముద్రించి ప్రశ్న పత్రాన్ని రూపకల్పన చేసిన వారి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిటిఎస్ జిల్లా అధ్యక్షులు జ్యోతి రామచంద్ర బాబు ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ హరి కొండయ్య అన్నారు మంగళవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్ ఏ 4 పరీక్షలలో నిన్న సోమవారం 26 వ తేదీ జరిగిన 8 వ తరగతి సోషల్ ప్రశ్న పత్రం నందు 5 వ ప్రశ్న " దళిత ఉద్యమ నాయకుడు ఎవరు " అనే ప్రశ్న ఇచ్చి దానికి జవాబుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గా రూపొందించడాన్ని బిటీఎ తీవ్రంగా వ్యతిరేక ిస్తుంది. ప్రపంచ మేధావి,ఆర్థిక వేత్త,న్యాయ కోవిదుడు, నవ భారత రాజ్యాంగ నిర్మాత, అన్ని రంగాలలో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి, ప్రపంచంలోని 193 దేశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్‌విగ్రహాలు స్వచ్ఛందంగా ఆ దేశ ప్రజలు నిర్మించుకు న్నారు, ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ జన్మించిన ఏప్రిల్ 14 వ తేదీని " జ్ఞాన దినోత్సవం "గా ప్రకటించిన తరువాత కూడా, దళిత కుటుంబంలో జన్మిం చిన కారణంగా ఆయనను దళిత నాయ కుడుగా ముద్ర వేసి పిల్లల మెదడులో చొప్పిం చిడాన్ని తీవ్రంగా ఖండిస్తుంది.దీనికి కారకులు అయిన వారి పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా పాఠ్యాంశాలలోకూడా దళితనాయకుడుగా ముద్రిం చడాన్ని తొలగించాలని బిటిఎ పక్షాన ఎస్ సి ఇ ఆర్ టి వారిని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కడపజిల్లా బిటిఎస్‌నాయకులురామాంజ నేయులు, మధుసూధన్,పెంచలయ్య, రమణ పాల్గొన్నారు.



# చికిత్స కోసం 25 వేలు విరాళం

## – బాధిత కుటుంబానికి అందజేసిన ముక్క సాయి వికాస్ రెడ్డి

## – సేవ చేయడం తమ భాగ్యం అంటున్న ముక్కా కుటుంబం

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండల పరిధిలోని ముదినేపల్లి అరుంధతివాడ కి చెందిన ఇరువూరి చిన్నయ్య కి పెరాలసిస్ చికిత్స కొరకు 25 వేల ఆర్థిక సహాయాన్ని ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రుపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిమంగళ వారం ఈ సందర్భంగా సాయి వికాస్ మాట్లా డుతూ మనం ఒకరికి సహాయం చేస్తే దేవుడు మనకు అండగా ఉంటారని,తాముసంపాదించినదాంట్లో ఎంతో కొంత కష్టాల్లో ఉన్న ప్రజ లకు ఖర్చు పెడితూ ఈ ప్రాంతం ప్రజల రుణం తీర్చు కుంటున్నామని, బాధితులవిషయంలోఎల్లప్పుడూఅండగా ఉంటామని, ప్రభుత్వం అందించే సహాయం అందరికీ అందడం లేదని, అనవసర పథకాలతో ఖజానా ఖాళీచేస్తున్నారు కానీ, అవసరమైన వారికి మాత్రం ఎటువంటి ఆదరణ ఉండడం లేదా ఆయన ప్రభుత్వం ఆదుకున్న ఆదుకోకపోయినా తమ వంతు సహాయంగా ఆపదలో ఉన్న వారికి, తమ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరువూరి చిన్నయ్య,తిరువూరు రమణ, చెంగయ్య ,విష్ణు, ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్, అడపాల ప్రేమ్ కుమార్ ,పసుపులేటి సుబ్రమణ్యం,సాలవ రమణ రాజు తదితరుల పాల్గొన్నారు.

# వైసీపీ విజయం స్పష్టమవుతోంది

## – ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో వైసీపీ విజయం స్పష్టమవుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామొహిద్దీన్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ని ఖాజా, నాయకులు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లిన వారు జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించి, రానున్న ఎన్నికలలో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని, ఎంపీగా అవినాష్ రెడ్డి ని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరంఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజలు తమ పాలన పట్ల సంతోషంగావున్నారని,స్పందనఅనూహ్య మన్నారు. వార్డులో ముస్లిం సోదరులు అధికంగా వున్నారని, వారిమద్దతు తమకే అని ప్రచారంలో స్పష్టమైందని వివరించారు. ఎన్నికలు,కౌటింగ్‌ముగిసినతరు వాత అందరికిస్పష్టమవుతుందనితెలిపారు. వైసీపీ రాష్ట్ర అదనపుకార్యదర్శిపోరెడ్డినరసింహారెడ్డి,ఆర్సీపి ఏమెంబర్‌కాకర్లనాగశేషారెడ్డి,పట్టణాధ్యక్షులు కామి శెట్టి బాబు,వైసీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలి

## ఆర్డీవోకు దరఖాస్తులు ఇచ్చిన దివ్యాంగులు



**బద్వేల్ మేజర్‌న్యూస్** : బద్వేల్ పట్టణంలో ప్రత్యేక వికలాంగుల కాలనీ ఏర్పాటు చేసి ఐదు లక్షలతో నిర్మించి ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పడిగ వెంకటరమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏవో నిత్యానంద రాజుకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు అట్లూరు గోపవరం బద్వేల్ పట్టణంలో 1500 మంది దివ్యాంగులు ఉన్నారని వాళ్లు చాలా దుర్భర స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ప్రభుత్వ అధికారులకు ఉందని, అలాంటి వారిని పట్టించుకోకుండా ప్రభుత్వాలు అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని వారిని ఆదుకొని దివ్యాంగులకు ప్రత్యేక దివ్యాంగ కాలనీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు కదిరుల్ల భాష, ఖాదర్ బాషా, ప్రసన్నకుమార్, కేశవప్రతాప్ రెడ్డి, మునీంద్రతదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పుట్టా సుధాకర్ యాదవ్‌ని సన్మానించిన టిడిపి మైనార్టీ నాయకులు



**మైదుకూరు మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ టిటిడి చైర్మన్"పుట్టా సుధాకర్ యాదవ్" గారిని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా నేడు మన ప్రియతమ నాయకులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి స్వగృహం నందు మైదుకూరు మున్సిపాలిటీకి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు అందరు కలిసి శాలువ మరియు పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుడులాగా కష్టపడి ప్రజలతో మమేకం అయ్యి పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ఓటు వేయించి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని మైనార్టీ నాయకులు తెలిపారు.

# రుజుమార్గం వైపు నడవండి

**వేంపల్లె మేజర్ న్యూస్:** మానవడు తమ తల్లిదండ్రుల పట్ల, తన భార్య,పిల్లల పట్ల సధ్భావనతో మెలిగి.. అల్లాహ్ ఆజ్ఞను శిరస్సు వహించి, రుజుమార్గం వైపు నడవాలని ప్రముఖ ధార్మికవేత్త హఫీజ్ మహమ్మద్ యాకూబ్ జామయి ప్రశంగించారు. మంగళవారం స్థానిక మస్జీదే కూబా నందు ఏర్పాటు చేసిన ధార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖురాన్ లో మానవ జీవనానికి మార్గనిర్దేశకాలైన ఎన్నో విషయాలు పొందపరిచారని, వీటిని ఆచరించడం ద్వారాక్రమశిక్షణ,దైవస్మరణ,విధేయత,ఆరోగ్యపరమైనజీవనం లభిస్తుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తోటి వారితో సోదరభావంతో మెలిగినప్పుడు సమాజసంస్కరణసాధ్యపడుతుందన్నారు. ఖురాన్‌ధర్మసూత్రాలను ఆచరిస్తూ.. సర్వ జీవన వికాసానికి కృషి చేయడమే ప్రతి ముస్లిం లక్ష్యం కావాలన్నారు. నమాజ్‌నుఐదుపూటలచదవాలని,దానధర్మాలు,పేదలపట్లసానుభూతి, ఉన్నదాంతోనేసంతృప్తి చెందడం, ముహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలోఅబుహురైరామదని,హనీఫ్ మదని, అబ్దుల్ రహమాన్, బసీర్ అహ్మద్ జామయి, మసీదు కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ధార్మికవేత్త మహమ్మద్ యాకూబ్ జామయి

## వేలంపాట దక్కించుకున్న జ్ఞానేశ్వర్ నాయుడు

### ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములోమంగళవారం జరిగిన వేలం పాటలో కొబ్బరి చిప్పలకు14,20,516 రూపాయలకు జ్ఞానేశ్వర్ నాయుడు, నిత్యాన్నదానం కూరగాయలకు రాసనేని రాణి టెండర్ దక్కించుకున్నారు. వాటిలో భాగంగాతలనీలాలకు సరైన ధర రాకపోవడంతో వేలంపాట నిలుపుదలచేసి వాయిదా వేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలంపాటిదారులు ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీటీ డిగ్రీ కళాశాలని సందర్శించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చారిత్రాత్మకమైన మదనపల్లె సాంస్కృతిక వారసత్వ సంపదఅయినబీటీప్రభుత్వకళాశాలనిమంగళవారంరాష్ట్రవిద్యాశాఖ ఉన్నతాధికారులు సందర్శించారు.రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వి.ఎం.మస్తానయ్య,మదనపల్లె డీవైఈవో ఎస్.పురుషోత్తం,సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ కె.జనార్ధన్,కురబలకోటఎంఈఓకె.ద్వారకనాథ్,మదనపల్లెఎంఈఓ టి.రాజ గోపాల్కళాశాలలోనిఠాగూర్‌హాల్,బెసంట్‌హాల్ లను సందర్శించారు. పక్కనే ఉన్న ఠాగూర్ కాటేజిని కూడా వారు సందర్శించి బిటి కాలేజ్ మదనపల్లి వారసత్వసంపదనిమెచ్చుకున్నారు.కళాశాలప్రిన్సిపల్‌డాక్టర్‌జి.ఆనంద రెడ్డి, ప్రభుత్వడిగ్రీకళాశాలలఅధ్యాపకసంఘంరాష్ట్రఅధ్యక్షులుడాక్టర్ మలిగి రాఘవరెడ్డి,తెలుగుఅధ్యాపకులుడాక్టర్ దేరంగుల శ్రీనివాసులు అధికారులను సాదరంగాఆహ్వానించికళాశాలలోనిచూడదగ్గప్రాంతాలుఅన్నింటిని చూపించారు.

## ఏపీఎస్ఆర్టీసీ బస్సులపై ఉర్దూ భాషలో నేమ్ బోర్డులు రాయించండి

### ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏ మల్లికార్జున్ రెడ్డిని కోరిన రూట రాష్ట్ర నాయకులు

**కడప మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ( రూట ) రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్ , రాష్ట్ర ఉర్దూ లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసీవుల్లా బక్తియారి సాహెబ్‌లు కడప క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 80 లక్షల మంది మాతృభాష ఉర్దూ కలిగి ఉన్నారని, వారందరికీదృష్టిలో ఉంచుకొని ఏపీఎస్ఆర్టీసీ బస్సులన్నింటిపై ఉర్దూ భాషలో నేమ్ బోర్డులు రాయిం చాలని కోరారు.రాష్ట్రంలో లక్షల సంఖ్యలో విద్యార్థులు ఉర్దూ మీడియం , ఉర్దూ ప్రథమ భాషగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో , కళాశాలలలో, విశ్వ విద్యాలయాల్లో మదరసాలలో విద్యనుభ్యసిస్తున్నారని వారుతెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ ఎండీకి ఆదేశిస్తామని ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్ , రాష్ట్ర కన్వీనర్ షాబుద్దీన్ షేక్ , నగర కార్యదర్శి హీఫాజతుల్లా పాల్గొన్నారు.



# రైతు కుటుంబాలపై ఉన్న అప్పులు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం

### రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించింది టీడీపీనే - తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోనే రైతులకు పెద్దపీట

### తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే3వ స్థానంలో ఉంటే, కౌలు రైతులఆత్మహత్యల్లో2వస్థానంలో ఉందని, రైతు కుటుంబాలపై అప్పులు ఏకంగా దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజక వర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు మండలంలోని మేక వాని కాలువ, బోడుమల్లు వారిపల్లి,మొరవ వడ్డిపల్లి, కాలనీ, ఎల్లంపల్లి, కోటిగారిపల్లి, గాండ్ల పల్లి పల గ్రామాల్లో రైతులు తమ సమస్యలు విన్నవించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలతో ఇంటింటా వివరిస్తూ కరపత్రాలు పంచారు. అనంతరం బొడుమల్లు వారిపల్లిలో టీడీపీ-జనసేన నేతలతో కలిసి తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్లఅధికారంలోఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు వేలకుపైగాఅన్నదాతలుఆత్మహత్యలకు పాల్పడ్డారని,ప్రతియేటారైతుకు ఇస్తానన్న 13,500 జగన్‌రెడ్డి అధికారంవచ్చాక చివరకు 7,500సరిపెట్టాడని ప్రతి రైతుకుఐదేళ్లకు గాను 30వేలు ముంచా డని, వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగంలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైందని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోఉన్నపుడు రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందించా రని,దాన్ని తీసేసి జగన్ రెడ్డి మోటార్లకు మీటర్లు పెట్టడానికిసిద్ధమయ్యారని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం చేస్తూ వ్యవసాయంరంగంసంక్షోభంలోకినెట్టారని ఆవేదనవ్యక్తంచేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా రైతుకు 20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ అన్నివిధాలుగా అదుకోవడానికి తెలుగుదేశంపార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.

## పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

### - డాక్టర్ పి.హేమలత - ఈఓపిఆర్డి శివప్రసాద్



పరీక్ష చేస్తున్న డాక్టర్ హేమలత

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్షగా నిలుస్తోందని ప్రభుత్వ వైద్యాధికారి పి. హేమలత,ఈఓ పిఆర్డీ శివప్రసాద్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కానగూడూరు సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు. అధికారులకు ఆరోగ్య సురక్ష మీద పలు సూచనలు, సలహాలు అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న,ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని వివరిం చారు. గ్రామంలో ఏర్పాటుచేసిన జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయో గించుకోవాలని వారు సూచిం చారు. ఆరోగ్య సమస్యలు వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకా రం మందులు వాడుతూ, ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియ జేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి, ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచ నలు ఇస్తూ వారిఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అంది స్తున్నా రని వివరించారు. డాక్టర్ ఎం. నాగయ్య, డాక్టర్ కె.శ్రీలతలు పాల్గొని370 మంది రోగులకు వైద్యం నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమౌళి గ్రామస్తులకు 24మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 20 మందికి కంటి అద్దాల అవసరమని డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సిహెచ్ఓ విజయకుమారి, సూపర్వైజర్ సువర్ణ, సచివాలయ సిహెచ్ఓ ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

## రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు జాతీయ సేవా సమితి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి రక్తదాన ఆవశ్య కతను వివరించి రక్త దానము చేసి ప్రాణ దాతలుగా నిలవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి, రోగగ్రస్తులకు రక్తం అవసరం కావున రక్తదానంలో యువత ముందుకు రావాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎవరికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చుఅనిఈ కళాశాలలో రక్తదానం చేయడం ఆనందంగాఉంది అని తెలియజేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మైదుకూరు నుండి విచ్చేసిన సూపరిండెంట్ డాక్టర్ కరిముల్లా మాట్లాడుతూ విద్యార్థులకు రక్తదానం సంరక్షణ పద్ధతులు ప్రయోజనాలను వివరించారు. కమిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సెలర్ ప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్ బాష తదితర ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ రక్తదానం చేయటం మంచిదని ఆపదలో ఉన్న అవసరమైన వారికి తమ వంతు బాధ్యతగా అవసరమైనప్పుడు కచ్చితంగా రక్తదానంచేయాలి అని విద్యార్థులకు సూచించారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నర్సింహారావు విద్యార్థులు రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ విద్యార్థులు రక్తదానం చేసేటట్లు ప్రోత్సహించారు.కళాశాల విద్యార్థులైన అజయ్,నవీన్,అభినయ్, సుభాష్, అరుణ్ కుమార్, షారుక్ ఖాన్, గురు ప్రసాద్ తదితర విద్యార్థులు స్కిల్‌హబ్‌ఆద్యాపకులుశివకేశవ,వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పివి కృష్ణారెడ్డి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ నవనీశ్వర్ రెడ్డి కామర్స్ అధ్యాపకుడు చెన్నారాయుడు,అనురాధలక్ష్మీ,రాధారం, రామేశ్వర రెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసులు మాపై అన్యాయంగా, అక్రమంగా కేసులు నమోదు : టిడిపి నేతలు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మునిసిపల్ పరిధిలో మంగళవారం అన్న క్యాంటిన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు సి.ఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్ లు మాట్లాడుతూ మాపై పోలీస్ లు అన్యాయంగా, అక్ర మంగా కేసులు నమోదు చేశారని అన్నారు. నకిలీ డాక్యుమెంట్లతో స్థలం విక్రయించిన ఫిర్యాదు దారులు తిరిగి డబ్బు చెల్లించే విషయంలో అన్న క్యాంటీన్ కు వారే స్వయంగా వచ్చారన్నారు.ఫిర్యాదు దారులను గౌరవంగా కుర్చీల్లో కూర్చోబెట్టి చర్చించామన్నారు. ఫిర్యాదు దారిని పై దాడి చేశామని కొట్టామని చెప్పడంలో ఒక్క శాతం కూడావాస్తవంలేదన్నారు.అన్న క్యాం టీన్లో 20 సీసీ కెమెరాలు ఉన్నాయి... మాపై రాత్రి వరకు ఎలాంటి కేసు లేదు. ఉదయానికి మా పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎలా వచ్చాయి అని ప్రశ్నించారు. కచ్చితంగా పోలీసులపై ప్రైవేటు కంప్లైంట్ వేస్తాం అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో మాపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారని ఈ సమావేశంలో వారు తెలిపారు. ఈ సమావేశంలో 10 వార్డు ఇంచార్జ్ నల్లబోతుల నాగరాజు, కాలీల్, మాజీ కౌన్సిలర్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలో 40 కుటుంబాలు చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన భూపేష్ రెడ్డి



కండువా కప్పి తెలుగుదేశం పార్టీలో ఆహ్వానిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి నాలుగు కుటుంబాలను టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి కండువాగప్పి పార్టీలో ఆహ్వానించారు మంగళవారం నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు కండువా కప్పితెలుగుదేశంపార్టీలోకిఆహ్వానించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి . పార్టీలో చేరిన వారు బడిగింజల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్, సత్య, శ్రీనివాసులు,రమణ,వెంకటరమణ, శ్రీని వాసులు, వెంకటరమణ, చౌడప్ప, పెద్ద వెంకట రమణ, చిన్న రంగడు, పెద్ద వెంకటేశులు, చిన్న సుబ్బరాయుడు, ఉపేంద్ర, సుబ్బరాయుడు మాజీ ఎంపిటిసి, నాగరాజు, మునిశేఖర్, వెంకటేశు, వెంకటరమణ, రాఘవ, చంద్ర శేఖర్, వెంకటేశు, శ్రీనివాసులు, శీను, సుబ్బయ్య, విశ్వనాథ్, రామకృష్ణ,సుబ్బయ్య, రంగనాథ్, తదితర కుటుం బాలు,ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని సంక్షేమ పథకాల పేరుతో ధనవంతులకే కట్టబెట్టడం జరిగిందని అన్నాడు అనంతరం పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని పాత కొత్త కల యికను కలుపుకొని వేపరాల గ్రామ పంచాయతీనిజమ్మలమడుగునియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోనడిపిస్తాననిరానున్నరాబోయే ఎన్నికల్లోసైకిల్‌గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబు నాయుడునిముఖ్య మంత్రిగానన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు. రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి .దేవగుడి యూత్.జమ్మల మడుగు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే అమృత భారత్

## రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ రాంప్రసాద్ రెడ్డి



**ఉమ్మడి జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని అమృత భారత ఆవిష్కారమవుతుందని పుల్లంపేట రైల్వే అభివృద్ధి కమిటీ మెంబర్, కిషాన్ మోర్చా సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ రాచమల్లు రాంప్రసాద్‌రెడ్డితెలియజేశారు.పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికిఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కింద 554 రైల్వేస్టేషన్లు, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జి లు,పాసులు ప్రారంభిస్తూ నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేసారని,మోడీ పాలనలో రవాణా వ్యవస్థలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయి అని, ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి విరాజిల్లుతుందని ఆయన తెలి యజేశారు. ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీకి మద్దతు పలికితే రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని, ప్రతినిత్యం ప్రజల కోసం దేశం కోసం తపించే నాయకులు దేశాన్ని పాలిస్తుండడంతో భారత దేశ ప్రజలు గర్వంగా జీవితం సాగిస్తున్నారని, అతి త్వరలో అన్ని రైల్వే స్టేషన్లు మెరుగైన వసతులతో దర్శనమిస్తున్నాయని, రైల్వే రవాణా ఇరువైపులు ఉన్న గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులులేకుండాభారీఖర్చుతోఅండర్ పాసులు, ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రజలు సహకారం అందిస్తేఏదేశమైనాఅభివృద్ధి పదంలోనడుస్తుందని, నడిపేందుకు భారతదేశానికి సమర్థుడైన నాయకులు ఉన్నారనీ, కేవలం ప్రజల మద్దతు అందిస్తే నభూతో నా భవిష్యత్తు అనేలా అభివృద్ధి పథంలో నడుస్తుందిఅనిఆయనతెలియజేశారు. దేశప్రయోజనాలు,జాతి ప్రయోజ నాలుముఖ్యమనిపని చేసే నరేంద్రమోడీ సారథ్యంలో అభివృద్ధిపథంలో మన మందరం నడుస్తామని ఆయ న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పయ్య రాజుపేట ఉప సర్పంచ్ ముస్తాక్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# విశాఖలో ఏపీ సీనియర్ సిటిజెన్స్ స్టేట్ కౌన్సిల్ సమావేశం

## – హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం విశాఖ పట్నంలో నిర్వహించబడిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ తెలిపారు.ఆంధ్ర రాష్ట్ర పెన్షనర్స్ భవన్ నందు నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,రాష్ట్ర సెక్రటరీ జనరల్ రామచంద్రరావుతోపాటు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.మునిగోపాలకృష్ణలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి మాట్లాడుతూ అన్ని జిల్లాలలో సబ్ కమిటీలను ఏర్పాటు చేయలని కోరారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణమాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ బస్సుల్లో 25శాతంరాయితీఉందంటే అది సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషి యేషన్ పోరాటం ద్వారా అమల్లోకి వచ్చిందేనని గుర్తు చేశారు.అదే సమయంలో రైల్వే రాయతీ రద్దును ఆక్షేపించారు. కరోనా మహమ్మారి వెళ్లిపో యిన కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు రైల్వే ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించకపోవడం బాధాకరమన్నారు.ఏపి తరఫున జాతీయస్థాయిలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం కోసం త్వరలో జరుగబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సమన్వ యం చేసుకొని రైల్వే రాయితీ ఇచ్చిన వారికే ఓటు వేస్తామనే డిమాండ్ వినిపిస్తామని చెప్పారు.అలాగే ఆంధ్ర పెన్షనర్స్‌పార్టీఆవిర్భావంపై స్పందిస్తూఅన్నమయ్యజిల్లానుండిఆపార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్,ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ సమక్షంలోపెద్దఎత్తునపెన్షనర్లుచేరనున్నారని వెల్లడించారు.కార్యక్రమంలోవిశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శిమంగపతి,అసోసియేట్ అధ్యక్షులు, వెంకటరమణ,ఉమాపతి,రావు,ప్రసాద్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పథకాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరాము

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : పోరుమామిళ్ల గ్రామపంచాయతీ 18 వ వార్డు రామయ్య పల్లె కు చెందిన వైసిపి బూత్ కన్వీనర్ అల్లూరి ఓబయ్య అధికార పార్టీ అండదండలతో మా గ్రామానికి ఆయన చేసిన అరాచకాలతో విసిగి అవి చూడలేక ఎన్నోసార్లు మేము ఖండించడం జరిగిందన్నారు. మేము ఏదైనా సమస్య గురించి మాట్లాడితే మీరు మాకు చెప్పేటంత వాళ్ల, నాకు ఎదిరించి మాట్లాడతారా అని అల్లూరి ఓబయ్య మమ్మల్ని దుబాయించి మాట్లాడే వారన్నారు. అలాగే అల్లూరి ఓబయ్య కుటుంబంలోనే ఐదు మంది వాలంటీర్లను నియమించుకోవడం జరిగిందన్నారు. మేము వైయస్సార్ సిపి పార్టీ కొరకు ఎంత కష్టపడిపనిచేసినను మమ్మల్ని అల్లూరి ఓబయ్య గుర్తించే వారుకాదన్నారు.ఆయన విధానం నచ్చకనే మేము వైసిపి నుండి టిడిపిలో చేరడం



జరిగిందన్నారు. పేద ప్రజలకు సంబంధించి టిడిపి మంచిపథకాలు ప్రవే శపెట్ట డం తో పార్టీకి ఆకర్షితులమై బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో రామాయపల్లి నుండి ఈనెల 25వ తేదీన పార్టీలో చేరడం జరిగిందన్నారు. అల్లూరి ఓబయ్య తమపై తప్పుడు ప్రచారం చేస్తే తీవ్రంగా ఖండించాల్సివస్తుందని,అలాగేఅతని అరాచకాలను బయట పెట్టాల్సి వస్తుందని నగేష్, రమణ, రవి, గంగుల సుబ్బరాయుడు, అల్లూరి శివ, చిన్న నారాయణ, కిరణ్ తదితరులు పేర్కొన్నారు.

# ఘనంగా తెదేపా నాయకులు షంషేర్ పుట్టినరోజు వేడుకలు

## – హాజరైన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ నాయకులు షంషేర్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయ కులు షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి పలువురు నాయకులు,కార్యకర్తలు షంషేర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నమ్మదగిన నాయకుడు షంషేర్ అని,పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని కితాబునిచ్చారు.కల్మషం లేని వ్యక్తి,అందరినీ ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం షంషేర్ సొంతమన్నారు.వ్యక్తిగతంగా తనకు అన్ని విధాలచేదోడువాదోడుగా ఉంటున్న షంషేర్ ఆ భగవంతుడి చల్లని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులోరాజకీయంగాఉన్నతస్థితికిఎదగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో నాదెళ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి,బాలు స్వామి,నాగూర్ వలి,పఠాన్ ఖాదర్ ఖాన్,నాదెళ్ల శివ,సహదేవ నాయుడు,రాగినేని రఘుపతి నాయుడు,బాలమాలి శేఖర్,ఇంతియాజ్,పూలకుంట్లహరిటిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పగలే వెన్నెలైతే ఎలా



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండల పరిధిలోనేపలుగ్రామాలలోఏర్పాటు చేసినటువంటి విద్యుత్ దీపాలు పగలే వెన్నెలయితే ఎలా ఉంటుందోనని ఆర్పేవారు లేక అలాగే కనిపిస్తున్నాయి. గ్రామాలలో విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సకాలంలో కరెంట్ బిల్లులు కట్టాలంటూ ప్రజలకు వివరిస్తున్న విద్యుత్ సిబ్బంది పగలు వీధిలైట్లు వెలగడంతో ఆరిపేవారు ఉండరా అని ఆయా ప్రాంతం ప్రజలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వేసవి కాలంలో విద్యుత్తును పొదుపుగావాడుకోవాలంటే ఇలా పగలు, రాత్రులు సరఫరా చేస్తూ దీపాలు పట్టపగలే వెలగడం ఏమిటి అని ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వీధిలైట్లు ఆర్పేవారులేకరాత్రింబగలుఇలా దర్శనమి స్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనావిద్యుత్తు శాఖ సిబ్బంది పల్లె ప్రాంతాలలో వచ్చేటప్పుడు వీధిలైట్లను ఆర్పేవిధంగాచర్యలుతీసుకోవాలనిఆయా ప్రాంత వాస ప్రజలు కోరుతున్నారు.

# పుట్టా సుధాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి అభిమానులు నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ టిటిడి చైర్మన్ "పుట్టా సుధాకర్ యాదవ్"ని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైదుకూరుతేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా నేడు మన ప్రియతమ నాయకులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి స్వగృహం నందు తెదేపా మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కమలాపురం షేక్ ఫరూక్ అహ్మద్ టిడిపి మైనార్టీ నాయకులు అందరు కలిసి శాలువ మరియు పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుడులాగా కష్టపడి ప్రజలతో మమేకం అయ్యి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ కి ఓటు వేయించి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని మైనార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎస్ నూరుల్లా. కొత్తపల్లి కాజా మొహిద్దిన్. కె ఎస్ షేఫీవుల. కే యం డి డాక్టర్ ఆసిఫ్. సి ఆర్ భాష. తదితరులు పాల్గొని హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి మీద విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 74 వరోజు మంగళ వారం సాయంత్రం తాళ్ళ మాపురం పంచాయతీలోని మూలవారిపల్లె నందు తెలుగు దేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి యువనాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా జిల్లా పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మళ్ళీ ఖార్జున, జనసేన నాయకులు మంచి శివ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య,ఎం .శివ,డి .శ్రీను వాసులు,రాజేష్,దస్తగిరి,పెద్ద దస్తగిరి, శిఖా మణి,శివ ప్రసాద్ యాదవ్, చిన్న కొండారెడ్డి,రాజేష్, గంగులయ్య, గోపాల్, సహదేవుడు, రఘురామిరెడ్డి,జనసేన సభ్యులు వెంకటేష్,సహదేవ్, అశోక్, కళ్యాణ్ చుండూరు, మంచి ప్రశాంత్,ఉదయ్,వీరం ప్రభాకర్, నాగరాజు,దేవరా సునీల్,లతీఫ్, కార్తిక్,మొద్దు కిరణ్,చుండూరు సాయి,ఎ ధీరజ్ కార్యక్రమంలో మార్తలగురివిరెడ్డితలారి పుల్లయ్యరాజుపాలెం శ్రీనివాసులరెడ్డి చీమల రాజశేఖరరెడ్డిసుబ్బారెడ్డితలారిరమేష్ రాజు పాలెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ,
పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ – మృతి చెందిన రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని రూ.25 లక్షల ఎక్స్‌గ్రెషియా, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు.మంగళవారం చీకలబైలు పంచాయతీ కోళ్ళవారిపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం ఆచారి,చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కక్క కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ చీకలబైలు పంచాయతీ బార్లపల్లి సమీపంలో జరిగిన ప్రమాదం హృదయ విదారకమని,మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా మన్నారు.బార్లపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడటం ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు.నిరుపేద రైతులైన సుబ్రహ్మణ్యం,చంద్రయ్య కుటుంబలను ఆదు కోవాలని డిమాండ్ చేశారు.మృతుల కుటుంబానికి రూ.25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రెషియా చెల్లించాలన్నారు.ప్రభుత్వం అందించే నాసిరకం మద్యం సేవించలేక యువత,మద్యం ప్రియులు పక్క రాష్ట్రాలకు వెళ్ళడం జరుగుతోందన్నారు.ఒక ప్రమాదం ఐదు కుటుంబాలను చిన్నభిన్నం చేసిందని,ఇది ప్రభుత్వం నిర్లక్ష్యమన్నారు.ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యపాన నిషేధం అమలు ఎక్కడ అని ప్రశ్నించారు.మద్య నిషేధం చేసి ఎన్నికలకు వెళ్తుమన్న హామి ఐదేళ్ల వైసిపి పాలన ముగింపుకు వచ్చినా అమలు కాలేదని,ఇప్పటికైనఆ దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు.రాష్ట్ర సరిహద్దులలో విధిగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిం చడం,జరిమానాలు విధించడం,మళ్లీ,మళ్లీ దొరికితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె రూరల్‌మండలంఅధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,పట్టణ మహిళ అధ్యక్షులు ఈశ్వరమ్మ, మహబూబ్ పీర్,బయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎన్జీవోడే వేడుకలు..



**కడప మేజర్ న్యూస్ :** నిస్వార్థంగా సేవలు చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు మరువలేనివి అని స్టెప్ సిఈఓ సాయి గ్రేస్ తెలిపారు, కడప నగరంలోని ప్రేమాలయ నిరశ్రాయుల వసతిగృహం నందు వరల్డ్ ఎన్జీఓ డే వేడుకలుమీకోసంసేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్టెప్ సిఈఓ సాయి గ్రేస్ మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా మంగళవారంకడప నగరంలో ఎన్జీవోల సేవలు మరువలేనివి అని, ఎన్జీఓలు తమ పనులు కూడా వదులుకుని సేవా కార్యక్రమాలు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందని, వారికి మా శాఖ తరుపున ఏవైనా అవకాశాలు ఉంటే తప్పక తెలియజేస్తామని తెలిపారు, కడప నగరంలో సేవలు చేస్తున్న 30 మంది ఎన్జీఓ లను మెమెంటో, షీల్డ్ తో స్టెప్ సి ఈ ఓ చేతుల మీదుగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో స్టెప్ సిబ్బంది, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణు వర్ధన్, నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ శ్రీనివాస రెడ్డి , 30 మంది ఎన్జీఓ లు, తదితరులు పాల్గొన్నారు..


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# వైద్యులు అంకిత భావంతో పనిచేయాలి

పేద ప్రజల వైద్య సేవలపై ఆరా – సిద్దవటం కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను తనిఖీ చేసిన స్టేట్ టీమ్



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం ఆసుపత్రిలో పేద ప్రజల వైద్య సేవలపై ఆరా తీశారు. కాయకల్పలో భాగంగా ఆసుపత్రిని అసెస్ మెంటు చేసేందుకు మంగళవారం తనిఖీ చేశామని టీమ్ ఆఫ్ స్టేట్ అసెసర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్,కన్సల్టెంట్(సిహెచ్ఐ) డాక్టర్ విజయకుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో అన్నీ సౌకర్యాలు ఉన్నాయా? లేదా అని పరిశీలించారు. ప్రజలను అడిగి వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి అడిగారు. ఓపి సమయంలోనేనా లేక అన్నీ సమయాల్లోవైద్యులువైద్యసేవలుఅంది స్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ సర్వీసులు, ఎమర్జెన్సీ సేవలు బాగా చూస్తు న్నారా? అని వైద్యులు అడిగారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను పరిశీలించి బాగుందని సంతృప్తిని వ్యక్తం చేసి ఇలానే కొనసాగించేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తు న్నారని, ఇలానే వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి వరప్రసాద్, వైద్యులు జనరల్ డాక్టర్ దిలీప్ కుమార్, గైనకాలజిస్టు జ్యోత్స్న, మత్తు డాక్టర్ శివాణి, జనరల్ సర్జన్ డాక్టర్ ఐ. ఎన్. సూర్యచంద్ర, ఫిజియో థెపిస్టు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కె. రమ్య (డెంటల్), డాక్టర్ మురళి(ఎన్.ఎస్.యు) వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి...

**ములకలచెరువు ,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పోలింగ్ కేంద్రాలను త్వరలో జరగబోవు సార్వత్‌గా ఎన్నికల సందర్భంగా తంబళ్లపల్లె నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ములకలచెరువు, బురకాయలకోట పంచాయతీలోని పోలింగ్‌కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్ ,ర్యాంప్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనీల్ కుమార్, ఎంపీడీవో పోలప్ప,ఎంఇఓ ఎన్ వెంకటరమణ, సీఐ తమ్మిశెట్టి మధు,ఏవో లీలా కుమారి, పి ఆర్ ఏ ఈ అనిత,సీనియర్ అసిస్టెంట్ చంద్ర శేఖర్, విఆర్‌ఓలు రత్నమ్మ,, బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ ఓ రాఘవేంద్ర

# తాడేపల్లిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో భాగంగా వైఎస్సార్ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లెలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల జెసిఎస్ అధ్యక్షులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా ,మైదుకూరు నియోజకవర్గం జెసిఎస్ అధ్యక్షులు యేమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి మనం చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారుఅని వారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ యొక్క ప్రాధాన్యత గురించి వివరిస్తూ దిశ నిర్దేశం చేశారని వారు తెలిపారు. ఈ 45 రోజులు కష్టపడి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అని వారు తెలిపారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయండి

### – జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నాలుగు రోడ్ల కూడలి, రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, ఉర్దూ జూనియర్ కళాశాల, ఇడుపుల పాయలోని వైఎస్సార్ మెమోరియల్ పార్కు, ట్రిపుల్ ఐటీలోని కంప్యూటర్ ల్యాబ్‌లనుపర్యవేక్షించి..అధికారులకుపలుసూచనలుచేశారు.వచ్చే నెలాఖరు లోగా పనులు పూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్‌రెడ్డి,ఎంపిపి లక్ష్మిగాయత్రీ, రోడ్డు భవనాలశాఖ ఇఇ సిద్దారెడ్డి, డీఇ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ల పనులు సామాజిక సర్వే...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని వాటర్ షెడ్లలో జరిగిన అభివృద్ధి పనులను సామాజిక సర్వే బృందం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ ఏపీఓ ఖాజా మొహిద్దిన్ ఆధ్వర్యంలో డి ఆర్ పి లు సంజన్న, నాగరాజు ల సారథ్యంలో మూడు బృందాలుగా వాటర్ షెడ్లలో జరిగిన అభివృద్ధి పనులను వి ఎస్ ఏ ల సహకారంతో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహిస్తున్నారు. గుండ్లపల్లి, అన్నగారి పల్లి, గంగిరెడ్డిపల్లి, మర్రిమాకులపల్లి, కన్నెమడుగు, ఎద్దుల వారి పల్లి, రేణుమాకులపల్లి వాటర్ షెడ్లను మంగళవారం సర్వేలు జరిపారు. వాటర్ షెడ్ల పరిధిలో చెక్ డ్యాములు, కుంటలు, రాతి కట్టడాలు, గల్లీ చెక్కులు, భూగర్భ జలాల పెంపుకు ఫారం ఫాండ్ పనులను సామాజిక సర్వే బృందం నిశితంగా పరిశీలించారు. ఈ సర్వేలలో జెఈ సురేష్, పిఓ వెంకటరమణ, పిఓ హిమబిందు, వాటర్షెడ్ చైర్మన్లు పెద్ద శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వై.వి. రమణారెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాష్ రెడ్డి, వి ఎస్ ఏ మధు వాటర్ షెడ్ మెంబర్లు పాల్గొన్నారు.



వాటర్ షెడ్ పనులను తనిఖీ చేస్తున్న సామాజిక సర్వే బృందం

# ప్రతి బూత్‌లో టిడిపి మెజారిటీ మన లక్ష్యం



మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్ లోను టిడిపి జనసేన మెజారిటీ ఓట్లే మన లక్ష్యం అని టిడిపి ఇంఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష సుబ్బ రామిరెడ్డి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లతో శంఖారావం డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహానాడులో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా ఆరు పథకాలను పొందుపరిచారన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3000, రైతులకు రూ.20000, పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి రూ.15000,18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారన్నారు. ఆ సూపర్‌సిక్స్‌పథకాలుప్రజల్లోకిచొచ్చుకు పోవాలన్నారు.ఆ పథకాలను మరచిపోకుండా బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు మరొక్కసారి ఇంటింటికి వెళ్లి ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలన్నారు. ప్రజలు ఈ దుర్మార్గపు పాలనను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకుఓటు వేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తిమేరకు కష్టపడి పనిచేస్తే ప్రతి బూత్ లో మెజారిటీ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జనసేన జమ్మలమడుగు కో ఆర్డినేటర్ నల్లంసెట్టి నాగార్జున, తెలుగు దేశం, జనసేన, నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నుండి అండర్ రోడ్డు వేయాలని గ్రామస్తుల ధర్నా



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ గడ్డ మాల వాడ వెలుపల నిర్మాణంలో ఉన్న బైపాస్ హైవే నుండి తమ పొలాలకు వెళ్లేందుకు అండర్ రోడ్డు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ గ్రామస్తుల రోడ్డు పనులు చేయకుండా అడ్డుకున్నారు .రహదారి కి అటువైపు న తమ పొలాలు ఉన్నాయని రోడ్డు అడ్డుగా వేయడం వల్ల పొలాలకు వెళ్లేందుకు అవకాశం ఉండదని అలాంటప్పుడు మేము వ్యవసాయం చేసుకునేందుకు ఏ విధంగా పైరు వద్దకు వెళ్లాలో చెప్పాలని డిమాండ్ చేసారు తమకు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన తర్వాత పనులు చేపట్టాలని అడ్డుకున్నారు ఉన్నత అధికారులు చొరవ తీసుకోని రోడ్డు వేసేలా చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.



# పప్పు దినుసులు, కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని అన్ని దుకాణా లలో పప్పు దినుసుల ధరలు ఆకాశానందుతున్నాయని ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి కార్యాచరణ రూపొందించి ప్రజలకు ధరలు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే కూరగా యల వ్యాపారస్తులు బయట ప్రాంతాల్లోకి ఇక్కడికి చాలా వే వేరియేషన్గా త్వరలో అమ్ముతున్నారని ఇది మండల ప్రజలకు తీవ్రంగా నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ధనవంతుడికైనా పేదవాడికైనా నిత్యవసర సరుకులు కచ్చితంగా కావాల్సిందే ప్రస్తుత సమాజంలో ఈ కాలంలో సామాన్య పేదవాడి మధ్యతరగతి జీవితము కష్టతరంగా ఉంది కారణం తన కూలికి వెళ్లి సంపాదించిన డబ్బుతో తన కుటుంబానికి ఆహారాన్ని సమకూర్చుకోవడమే కష్టంగా మారుతున్న ఈ వేళ పిల్లల చదువులు కుటుంబ కొన్ని కార్యక్రమాలు అన్నయ్య కూడా మధ్యతరగతి వాడి మెడకు చుట్టుకుని జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి కొందరు వ్యాపాం´స్తులు ఎటువంటి రసీదులు లేకుండా తూనికల కొలతల శాఖల వారిని మోసం చేస్తూ బ్లాక్ మార్కెట్కు కేంద్రాలుగా చిట్వేలి ప్రాంతం మారిందని అందుకే పేదవాడి జీవితం ఇక్కడ ఇలా తయారైందని తక్షణమే స్పందించి వ్యాపారస్తులు ఆగడాలపై దాడులు చేసి పేదవాడికి ధరలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు కేజీ కందిపప్పు 180తెల్ల గడ్డలు 380 రూపాయలు కేజీ అలాగే కూరగాయల ధరలు కూడాసామాన్యుడికిఅందుబాటులోలేకుండా పోయాయని ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుని పప్పు దినుసులు కూరగాయల ధరలు అందుబాటులోకి తీసుకురావాలని చిట్వేలులో కూరగాయలువ్యాపారస్తులుసిండికేట్ నీ నిలువరిం చాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అధికార పార్టీ నాయకులకె ప్రభుత్వ భూములు పట్టాలు

### ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు కాపాడాలని -సిపిఎం నాయకులు డిమాండ్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అధికార పార్టీ నాయకులకే ప్రభుత్వ భూములు కేటాయించి పట్టాలిస్తున్నారని రెవిన్యూ అధికారుల చేతివరం ప్రదర్శిస్తున్నారని సిపిఎం నాయకులు ఏసుదాసు డిమాండ్ చేశారు మంగళవారంజమ్మలమడుగు సిపిఎం పార్టీ కార్యదర్శి జి ఏసుదాసు స్థానిక ప్రభుత్వ మాస్టర్ పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ప్రజల తరపున పోరాటాలు చేస్తూ పేద వారికి ప్రభుత్వ భూమిని పంచాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు మరి ఇప్పుడున్న నిత్యవసరల ధరలు చూస్తే పేద మధ్య తరగతి ప్రజలు అర్థాఆకలితో అలమటిస్తున్నారు విపరీతమైన ధాన్యం రేటు 50 కేజీల రైస్ కొనాలంటే 3500 నుండి 4000 వరకు ఉంది ఇలాంటిపరిస్థితిరావడానికి ప్రభుత్వాల తప్పిదమే ప్రధాన కారణం అదిఏప్రభుత్వం అయినా ఎందుకంటే అన్ని వర్గాల ప్రజలకు భూమిని పంపిణీ చేసి ఉంటే ప్రజలకు ఇన్ని సమస్యలు వచ్చేవి కావు ప్రస్తుతం భూమిఉన్నవారు అనేక కారణాల చేత భూములను అమ్మడం జరుగుతుంది పండించే వారికి శ్రమజీవులకు రైతు కూలీలకు భూమిని పంచి ప్రజల అవసరాలు తీర్చాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది అలాగే అనేక సర్వే నెంబర్లలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు కాపాడాలని అలాగే ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి భూమిని పంచాలని కోరారుఈ కార్యక్రమంలోదాసరి విజయ్. ఆంజనేయులు. దివాకర్. అభిలాష పాల్గొన్నారు



## తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇవ్వండి

### రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చుకోండి - భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నియోజవర్గంలో ఒకసారి తెలుగుదేశం పార్టీకి ప్రజలు అవకాశం కల్పించాలని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని భూపేష్ రెడ్డి తల్లి సరస్వతమ్మ అన్నారు మంగళవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డు నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ.భార్య జ్యోతమ్మ,ఈ సందర్భంగా జ్యోతమ్మ మాట్లాడుతూ నియోజవర్గంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అన్ని రకాలుగా అండదండలుగా నిలబడతామని ఆమె అన్నారు మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచితబస్సుప్రయాణం,ఏడాది3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబో యే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, భాగ్యమ్మ,దేవమ్మ, గైబు, నాగూర్, గైబూసా, అన్వర్, గౌస్ లాజం,షబ్బీర్,మునేషులు, నజీర్,, షేక్ష, అజం, మహేంద్ర, రామ్మోహన్, విక్కీ, తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానించిన మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు యాపారాల లక్ష్మి నారాయణ, కౌన్సిలర్ సునీత



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ టిటిడి చైర్మన్ "పుట్టా సుధాకర్ యాదవ్ ని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా నేడు మన ప్రియతమ నాయకులు పుట్ట సుధాకర్ యాదవ్ స్వగృహం నందు మైదుకూరు మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు యాపారాల లక్ష్మి నారాయణ కౌన్సిలర్ సునీత శాలువ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంటి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులపై అక్రమ కేసులు ఎత్తి ఎత్తివేయాలి....మాదాసు మురళి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నాయకులపై పెట్టిన అక్రమంగా బానాయించి నా కేసులును వెంటనే ఎత్తివేయాలి అని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ డిమాండ్ చేశారు. ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో జనసేన, తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయ కులు,తెలుగుదేశం పార్టీ నాయకులైనసి.యంసురేష్ నాయుడు, మాజీఎమ్మెల్యే లింగారెడ్డిపైనా, మైనారిటీ నాయకుడు ముక్తియర్ పైన తప్పుడు కేసులు బానాయించారన్నరు. దాడి చేసినారు అని చెప్పే అమిర్‌హబ్జాన్థలంకొనుగోలులో డబ్బులు సరిగ్గచెలించక పోవడం వలనేఅయన అక్కడకి రావడం జరిగింది.అక్కడకేవలం మాట్లా డమేతప్ప ఎక్కడ దాడి జరగలేదన్నరు, అన్న క్యాంటిన్‌లోఉన్నటువంటి సి.సి పుటేజ్‌లైనతెప్పించుకొని పోలీసులు చూసి



పూర్తివిచారణచేసిన్యాయ పరమైన చర్యలుతీసుకోవాలిపోలీసులకి విజ్ఞప్తి చేశారు.కేవలంఅమిర్ హబ్జ్ డబ్బులు ఎగొట్టాలనేఉద్దేశంతోనేఅధికార పార్టీ నేతలఅండాచూసుకొని దాడి చేశారు అని చెప్పడం జరుగు తుందే తప్ప అతనిపైతెలుగుదేశంనాయకు లు దాడిచేయలేదన్నారు.ఇప్పటికైనాపోలిస్అధికారులుఅధికారపార్టీఅయినా వైసిపినాయకులవత్తిళ్లకు తల గ్గో కుండాన్యాయవిచారణ చెప్పట్టలన్నారు.

## తహసిల్దార్, ఎస్ఐలకు కోర్టు ధిక్కరణ కేసు నోటీసులు

**రాజంపేట టౌన్ మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలో గతంలో పనిచేసిన తహసిల్దార్ శ్రీధర్ రావు ఎస్సై సుబ్బారెడ్డి లకు కోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి హైకోర్టు నుంచి నోటీసులు మంజూరు చేసిందని పెనగలూరు మండలం నర్సింగరాజపురం గ్రామానికి చెందిన కాలి రామచంద్రయ్య ఈరోజు రాజంపేటలో మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనగలూరు మండలంలోని నర్సింగరాజపురం గ్రామంలో సర్వే నెంబర్ 55 /6లో తనకు 1. 38 సెంట్లు భూమి ఉందని అయితే తన సొంత పొలం నుంచి వైసిపి నేతల పొలంలోకి వెళ్లేందుకు దౌర్జన్యంగా అక్రమంగా రహదారిని నిర్మించేందుకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ, ఆమె కుమారుడు అజయ్ బాబు ల అండదండలతో ప్రయత్నించగా తాను వెంటనే కోర్టును ఆశ్రయించి హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ ను తెచ్చుకొని అప్పటి తాసిల్దార్ శ్రీధర్ రావు ఎస్ఐ సుబ్బారెడ్డి లకూ కోర్టు ఆర్డర్ కాపీని అందజేసి తన సొంత భూమిలో ఎవరు కూడా రహదారిని నిర్మించకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నానని తెలిపారు. అయినప్పటికీ తాసిల్దార్ శ్రీధర్ రావు రామచంద్రయ్యకు చెందిన భూమిలో రహదారి నిర్మించుకోవచ్చునని చెప్పారని అందరిని మభ్యపెడుతూ గతంలో పెనగలూరులో పనిచేసిన ఎస్ఐ సుబ్బారెడ్డి కోర్టు ఆర్డర్ కాఫీని కూడా లెక్కచేయకుండా దగ్గరుండి రహదారిని నిర్మించారని తెలిపారు. దీనిపై తాను మళ్లీ ఎస్ఐఐ సుబ్బారెడ్డి, తాసిల్దార్ శ్రీధర్ రావులు పై హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు వారు ఎస్సై సుబ్బారెడ్డికి తాసిల్దార్ శ్రీధర్ రావులకు కోర్టు ధిక్కరణ కేసు కింద నోటీసులు అందజేసి మార్చి 7వ తేదీన హైకోర్టుకు హాజరు కావాలని సూచించారని రామచంద్రయ్య మీడియాకు తెలిపారు. న్యాయం ధర్మం ఎప్పుడైనా గెలుస్తుందని ప్రతి ఒక్క అధికారి ఇది గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అలాకాకుండా నాయకుల అడుగులకు మడుగులెత్తుతూ చట్ట విరుద్ధంగా విధులు నిర్వహిస్తే ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందని తెలిపారు.

## ప్రశాంతగా ఎన్నికలజరగా దానికి చర్యలు చేపట్టండి

### ఆర్డీవో మోహన్‌రావు, డీయస్‌పి వి.ఎన్.కె చైతన్య

**రాజంపేట, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది డేగ కళ్ళతో నిఘా పెట్టి పనిచేస్తూ ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారాన్ని అం దిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఇప్పటి నుంచే పని చేయాలని రాజంపేట ఎన్నికల అధికారి టి.మోహన్ రావు, రాజంపేట డిఎస్పి చైతన్య రాజంపేట సబ్ డివిజన్లోని పోలీసు సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక జిఎంసి కళ్యాణ మండపంలో రాజంపేట సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులు నిబంధనలపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్నికల విధులపై పలు సలహాలు ఇచ్చారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికలవిధులు,నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మోహన్ రావుమాట్లాడుతూఎన్నికలకమిషన్‌నిబంధ నలుతూ చాతప్పకుండా పాటిస్తూ పోలీసులు ఎన్నికల సిబ్బంది ఐక్యమత్యంతో పని చేసినప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని చెప్పారు. ముఖ్యంగా ఐడి కార్డులను అందరు వేసుకోవాల న్నారు. అబ్జర్వర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సమన్వయంతో పని చేస్తే ఎన్నికలు తప్పకుండా ప్రశాంతవాతావరణంలోజరిగివిజయవంతం అవు తాయనిచెప్పారు.ముఖ్యంగాఎన్నికలను స్వేచ్ఛాయిత వాతావరణంలోజరిపేందుకు ప్రతి పోలీసు సిబ్బంది తన వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మద్దయ్య ఆచారి మన్నూరు సీఐలు మం జునాథ రెడ్డి రవీంద్రనాథ్ పాటు సబ్ డివిజన్లోనిఅన్నిమండలాలకు చెందిన ఎస్సైలుహెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుల్ హోరీం గార్డులు ఇతర పోలీస్‌సిబ్బంది, మండలసర్వేయర్ వెంకట సుబ్బయ్య, సిసి కిరణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లో 10వ రోజు

### బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ గ్రౌండ్, కొత్త కూరగాయల మార్కెట్లో మంగళవారం టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకిగ్యారెంటీకార్యక్రమంనిర్వహించారు.రానున్నఎన్నికలలో వ్యాపారులంతా సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలయ్యే పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధినల్లబోతులనాగరాజు, 9వార్డ్ ఇంచార్జి బిటెక్ బాషా, 8 వార్డ్ ఇంచార్జి చెన్నయ్య,18వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, షైక్ ఆన్సర్, పూల బాషా, ముక్తుజ్ హుస్సేన్, బాషా, 19 వార్డ్ కౌన్సిలర్ షేక్ మునీర్, విమల్, పీటర్ రఫీ, 13 వార్డ్ ఇంచార్జి షబ్బీరి, 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా, షేక్ ఖాదర్ వల్లి, జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ జిలాన్ భాష , కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ మహబూబ్ బాషా, బీటెక్ భాష, ఖలీల్, బషీర్, రసూల్, దాదా పీర్, మైను, మస్తాన్, సారధి నాయుడు, గుర్రం రవి జన సేన వంశీ, దస్తగిరి, నిజాం జన పెద్దలు వంశీ, నాయబ్ రసూల్,ఉమారెడ్డివెంకటరమణ నాయుడు, రమణారెడ్డి, కృష్ణయ్య నాయుడు, జయరాజ్,హిదాయత్,పొద్దుటూరుతెలుగుయువత కార్యదర్శి,టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కడప మేజర్ న్యూస్ : అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో మన కడప జిల్లాకు చోటూ వచ్చేలా కృషి చేసింది వైఎస్ అవినాష్ రెడ్డి డివిజనల్ రైల్వే సభ్యుడు వై.షామీర్ బాషా తెలిపారు.కడప జిల్లా ప్రజల కోసం రైల్వే ప్రయాణికుల సౌకార్యాల కోసం శ్రమిస్తున్న నాయకుడు వైఎస్ అవినాష్ రెడ్డి అని షామీర్ బాషా తెలిపారు.ఢిల్లీ కెళ్లిన ప్రతి సారి కడప జిల్లా అభివృద్ధి కోసం రైల్వే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో నిధులు వచ్చేలా కృషి చేసిన ఘనత అవినాష్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

## ముద్దపోలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కొల్లం గంగిరెడ్డి

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు మండలం రాఘవరాజుపురం పంచాయతీలోని సత్రం ప్రధాన రహదారిలో ప్రక్కన వీధిలో నివాసం ఉంటున్న జనసేన నాయకులు ముద్దపోలు సభపతి అన్న కుమారుడు ఇటీవల అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా చికిత్స పొందిన, అనంతరం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ ఆయి రాఘవ రాజుపురంలో ఇంటికి వచ్చారు. మంగళవారం ఉదయం ఆయనను మానవతా దృక్పథంతో ఆయన స్వగృహానికి పోయి వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సి డి.నాగేంద్ర , ముద్దపోలు కుటుంబసభ్యులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే






**కలసపాడు మేజర్‌న్యూస్** : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలసపాడు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగ మురళి ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన సైన్స్ గురించి సివి రామన్ గురించి మాట్లాడుతూ, భారతదేశము ఇప్పుడు అన్ని రంగాలలో ముందుకు వెళుతుంది అంటే దానికి కారణం సైన్స్. సైన్స్ వల్ల విద్యార్థి మేధాశక్తిని పెంపొందించుటకు మన చుట్టూ ఉన్న పరిసరాలు ఎంతో ఉపయోగపడతాయి అని ఆయన తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం భారతీయులు ఉన్నత విద్య కోసం మన దేశం నుండి ఇతర దేశాలకువెళుతూఉండేవారు. అలాంటి సందర్భంలో సివి రామన్ తల్లిదండ్రులు లండన్ పంపించారు. అయితే అక్కడ సైన్స్ పరమైనటువంటి పనులు కాకుండా శబ్ద బేరి విద్య పైన మక్కువ చూపి ఇంటికి వస్తున్నప్పుడు వారి స్నేహితులంతా కలిసి నీవు మంచి సైంటిస్టులు అవుతావని అనుకుంటే ఇలాంటి వాటిపై ఎందుకు దృష్టిని కేంద్రీకరిస్తావని అనడంతో ఆయనలో ఏదో తెలియని మార్పు కనపడింది. అప్పుడు సముద్ర తీరం నుండి వస్తుండగా సముద్రం ఎందుకు నీలి రంగులో ఉంటుందని, ఆయన మనసులో పడింది. అప్పటినుండి ఏదో ఒకటి సాధించాలని తలంపుతో కాంతి పైన ఆయన దృష్టిని సాధించారు. అనంతరం లైటింగ్ పై దృష్టి సారించి గొప్ప విజయాన్ని సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారు. అలాగే మీరు కూడా అన్ని రంగాలలో ముందుకువచ్చి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడాలని, ప్రతి విద్యార్థి కష్టపడి, చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు దేశానికి ఉపయోగపడే భావిభారత పౌరులుగా ముందుకు ఎదగాలని ఆయన.కోరారు ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయురాలు చిత్త ప్రభావతిచిత్తబాల్రెడ్డిచిత్తరాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు



# సుధాకర్ యాదవ్ ను కలిసిన శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి



సుధాకర్ యాదవ్ కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

**దువ్వూరు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా మంగళవారం పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహం నందు దువ్వూరు మండల టీడీపి నాయకులు నల్లదిమ్ము గారి వెంకటేశ్వర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎన్ రాజశేఖర్ రెడ్డి, రాఘవేంద్ర లు శాలువ మరియు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

# కొండపైకి 40 ఆర్టీసీ సర్వీసులు...

## డి ఎం వెంకటరమణారెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ కు మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన కొండపైకి భక్తులను చేర్చడానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సూచనల మేరకు 40 ఆర్టీసీ సర్వీసులు నడపన్నట్లు మదనపల్లి ఒకటవ డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి తీర్థప్రసాదాలు పొందారు. అనంతరం మల్లయ్య కొండపైన బస్ సర్వీసులు తిప్పుకోవడానికి స్థల పరిశీలన చేశారు. అదేవిధంగా మల్లయ్య కొండ కింద బస్సులు నిలపడానికి స్థల పరిశీలన చేసి అదేవిధంగా మదనపల్లె, కదిరి, బీ కొత్తకోట, గాలివీడు పలు ప్రాంతాల నుండి మల్లయ్య కొండ మహాశివరాత్రికి ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మల్లయ్య కొండకు ఇప్పటికే ప్రతి సోమవారం రెండు ఆర్టీసీ సర్వీసులు కేటాయించారు. మల్లయ్య కొండ చరిత్రలో తొలిసారిగా మహాశివరాత్రి పర్వదినానికి భక్తులను ఏకంగా కొండపైకి తరలించే ప్రక్రియ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చలువేనని స్థానిక మల్లయ్య కొండచైర్మన్ కె ఆర్ మల్ రెడ్డి, కమిటీ సభ్యులు, ప్రజలు ప్రశంసించారు.

# బార్లపల్లి రోడ్డు ప్రమాదం దురదృష్టకరం

## - జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గంగారపు స్వాతి

## - శ్రీనాథ్,తిలక్ కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సాయం

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మండలంలోని చీకలబైలు పంచాయితీ ,బార్లపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం దురదృష్టకర మని,ప్రమాదంలో చనిపోయిన శ్రీనాథ్,తిలక్ కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గంగారపు స్వాతి మరియు గంగారపు వెంకట్ నరేన్ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి పరామర్శించారు.అనంతరం శ్రీనాథ్,తిలక్ వారి తల్లి తండ్రులకు ధైర్యం చెప్పి ఒక్కొక్కరికి రూ.25000 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో లవన్న,సరోజ,రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట లోకేష్, రూరల్ ఉపాధ్యక్షులు కుమార్,జనార్దన్,రాజారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోళ్ల నాగరాజు,వీర మహిళ సరోజ,మూరే రమేష్,ఆంజనేయులు,సుబ్రహ్మణ్యం,మురళి,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్ ఆధ్వర్యంలో మేము సిద్ధం - మా బూత్ సిద్ధం సమావేశం

## - హాజరైన మదనపల్లి ఇంఛార్జ్ నిసార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్ న్యూస్** : వైఎస్సార్సీపీ అధినేత, ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సమక్షంలో సీకే కన్వెన్షన్ (మంగళగిరి) నందు మంగళ వారం 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వైకాపా మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిసార్ అహ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అద్భుత ప్రసంగంతో హాజరైన నాయకులు, కార్యకర్తలకు జోష్ నింపారన్నారు.ఈ రెండు నెలలు ఎంతో కీలకమని ప్రతి నాయకుడు,కార్యకర్త అహర్నిశలు శ్రమించి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారన్నారు.వైఎస్ఆర్సిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రచారంలో ప్రజలకు క్రుప్తంగా వివరించాలన్నారు.స్థానికంగా ఉండే విభేదాలను పక్కనపెట్టి అందరూకలిసికట్టుగాపనిచేస్తేమళ్లీవిజయం మనదేనని తెలిపారన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు నడుచుకొని మదనపల్లి నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురవేసి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కారు సహ కర్ణాటక మద్యం సీజ్..

## - నిందితుడు అరెస్ట్...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కారులో కర్ణాటక మద్యం తరలిస్తున్న నిందితున్ని మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ శేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. నందలూరు కు చెందిన నవీన్ కుమార్(35) 20 కర్ణాటక మద్యం ఫుల్ బాటిల్ తీసుకుని వస్తుండగా, మదనపల్లి బెంగళూరు రోడ్డులోని బార్డర్ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో నిందితుడు మద్యంతో సహా పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితుని వద్ద రూ 20 వేల విలువచేసే కర్ణాటక మద్యం, కారును సీజ్ చేసిపోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది అన్నారు. విచారణ అనంతరం అతనిపై అక్రమ మద్యం తరలింపు పై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

# గజవాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందులలోశ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆరవ రోజు మంగళవారం గజవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్న శ్రీదేవి శ్రీ భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామిదర్శనంఇవ్వనున్నారు. ఆలయ పూజారి శ్రీకృష్ణ రాజేష్ స్వామి పూజలు నిర్వహించినారు .ఈ కార్యక్రమంలో పర్యవేక్షించిన ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుదికర్ రెడ్డీ పాలక మండల సభ్యులు పొట్టిపాటిమాధవాచారి సోమేశ్వరమ్మ కంబోజి మల్లికార్జున మోటా రాజశేఖర్ బత్తిన వాణి తుమ్మలూరు సురలక్ష్మి వేల్పుల మహేశ్వరి ఆకుల చంద్రావతి ఆలయ ఈవో రమణ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నాగార్జున స్కూల్ వారి చిన్నపిల్లల డాన్స్ ప్రోగ్రాం డాన్స్ ప ఏర్పాటు చేయడమైనది.